1st Year Happy Work Anniversary.

షణ్ముఖ SHANMUKHAVELUGU

RNI : APTEL / 2023 / 89152

# వెలుగు

ప్రతి వార్త వెలుగు వైపు

తెలుగు దినపత్రిక

Good for Health

Best for Readers

THE POWER OF PEN

సంపుటి : 3 సంచిక : 10 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ శనివారం 10 జనవరి 2026 పేజీలు 8 : వెల 3/-ఒంగోలు

VOLUME : 03 ISSUE : 10 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Saturday 10 January 2026 PAGES : 8 PRICE : 3/-


## డాక్టర్ సుధాకర్ కుమారుడికి ఉద్యోగం..



### కూటమి ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనం: అనిత

(షణ్ముఖ వెలుగు, అమరావతి,జనవరి 09)

వైకాపా ప్రభుత్వ హయాంలో వేధింపులతో మృతిచెందిన డాక్టర్ సుధాకర్ కుటుంబాన్ని ఆదుకునేందుకు ప్రత్యేక చొరవ తీసుకున్న సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేశ్‌కు హోంమంత్రి అనిత ధన్య వాదాలు తెలిపారు. సహకార -మిగతా 2లో

## 'ఐప్యాక్' ఆఫీస్‌లో ఈడీ సోదాలు..



### మమత మెగా ర్యాలీ

(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ,జనవరి 09)

పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి, తృణమూల్ కాంగ్రెస్ అధినేత్రి మమతా బెనర్జీ శుక్రవారం భారీస్థాయిలో ఆందోళనను చేపట్టారు. ఆమె నాయకత్వంలో జరిగిన ఈ మెగా ర్యాలీలో మంత్రులు, ఎమ్మెల్యేలు, పార్టీ నేతలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కోల్‌కతాలో ఐప్యాక్ చీఫ్ ప్రతీక్ జైన్ సహా ఆ సంస్థ -మిగతా 2లో

## పిఠాపురం వచ్చి గొడవలు చేద్దామనుకుంటే ఏరివేస్తా పవన్‌కల్యాణ్



(షణ్ముఖ వెలుగు, అమరావతి,జనవరి 09)

పిఠాపురంలో ఏ చిన్న సంఘటన జరిగినా వైరల్ చేస్తున్నారని ఏపీ డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ అన్నారు. పిఠాపురంలో కొబ్బరాకు, తాటాకు పడినా ఏదో జరిగిందని ప్రచారం చేస్తున్నారని అసహనం వ్యక్తంచేశారు. అవాస్తవాలను వైరల్ చేయడం మానుకోవాలని హితవు పలికారు. పిఠాపురంలో నిర్వహించిన 'పీఠికాపుర సంక్రాంతి మహోత్సవాలు' కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. అంతకుముందు పలు స్టాళ్లను మంత్రులు నారాయణ, నాదెండ్ల మనోహర్, కందుల దుర్గేష్‌తో కలిసి ఆయన సందర్శించారు. "పిఠాపురం సంక్రాంతి ఉత్సవాలకు చిరునామా కావాలి. ఈ పండుగ అన్ని మతాలు జరుపుకొనే స్థాయికి ఎదగాలి. తెలంగాణకు ఆంధ్రా ప్రాంత ప్రజల ప్రేమను తీసుకెళ్లాలి. అక్కడి సోదరీమణులను సంక్రాంతికి ఆహ్వానించి.. వారికి గోదావరి జిల్లాల ఆతిథ్యాన్ని రుచి చూపాలి. సంక్రాంతి అంటే కోడిపందేలు, జూదాలు మాత్రమే కాదు. ఈ సరదాలను నేను కాదనడం లేదు.. చేసేవాళ్లు చేసుకోండి. కానీ వాటికే పరిమితం కాకూడదు.

పిఠాపురం.. దేశానికి చాలా కీలకమైన శక్తిపీఠం. శ్రీపాద శ్రీవల్లభుడు వెలసిన నేల ఇది. ఇక్కడి నుంచి నేను పోటీ చేయడం భగవంతుడి సంకల్పం. పిఠాపురం అభివృద్ధికి ఎన్నో కార్యక్రమాలు చేపడుతున్నాం. నన్ను బలోపేతం చేస్తే మరింతగా పనిచేస్తా. అధికారం ఉన్నా లేకపోయినా ఆఖరి శ్వాస వరకు ఇక్కడి ప్రజల కోసం పనిచేస్తాను. పులివెందులలో సొంత బాబాయ్‌ని చంపినా అది వార్త కాదు.. పిఠాపురంలో స్కూల్ పిల్లలు కొట్టుకున్నా అది పెద్ద వార్త అవుతుంది. పిఠాపురం వచ్చి గొడవలు చేద్దామనుకుంటే ఇక్కడ కూర్చొని ఏరివేస్తాను. గత ప్రభుత్వంలో -మిగతా 2లో

# ఆధ్యాత్మిక విధ్వంసానికి జగన్ కుట్ర



తిరుమలలో ఖాళీ మద్యం సీసాల వ్యవహారమే నిదర్శనం

వైకాపా వాళ్లే తప్పులు చేసి ప్రభుత్వంపై నెడుతున్నారు

వాళ్ల టీవీ ఛానల్‌లో నానా యాగీ చేస్తున్నారు

మంత్రివర్గ సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు వ్యాఖ్యలు

(షణ్ముఖ వెలుగు, అమరావతి,జనవరి 09)

ఆధ్యాత్మిక వాతావరణాన్ని విధ్వంసం చేసే వ్యక్తి జగన్ అని ముఖ్యమంత్రి చంద్రబాబు దుయ్యబట్టారు. కూటమి ప్రభుత్వానికి చెడ్డపేరు తెచ్చేందుకు వైకాపా కుట్రలు పన్నుతోందని, ఆ పార్టీ నాయకులే తప్పులు చేసి, వాటిని ప్రభుత్వానికి ఆపాదించేందుకు ప్రయత్నిస్తున్నారని చంద్రబాబు మండిపడ్డారు. తిరుమలలో ఖాళీ మద్యం సీసాల నిర్వాకమే దీనికి తాజా నిదర్శనమన్నారు. ఆ పార్టీ నాయకులే ఖాళీ మద్యం సీసాలు పట్టుకొచ్చి తిరుమలలో పడేశారని, దాన్ని ప్రభుత్వ వైఫల్యంగా చిత్రీకరించేందుకు జగన్ ఛానల్‌లో నానా యాగీ చేశారని ధ్వజమెత్తారు. ఆ మద్యం సీసాలపై ఉన్న హోలోగ్రామ్‌ల ఆధారంగా దర్యాప్తు చేస్తే వాటిని ఎక్కడ కొన్నారు, ఎవరు పట్టుకొచ్చి తిరుమలలో వేశారన్నదీ తేలిందని తెలిపారు.

మంత్రివర్గ సమావేశంలో చంద్రబాబు మాట్లాడుతూ వైకాపా తీరును దుయ్యబట్టారు. 'రాయలసీమ ఎత్తిపోతల పథకం జగన్ ప్రభుత్వ హయాంలోనే ఆగిపోయింది. ఆ నెపాన్ని మనపై నెట్టేయాలని చూస్తున్నారు. భోగాపురం విమానాశ్రయంపై గతంలో జగన్ విషం కక్కారు. ఇప్పుడు కూటమి ప్రభుత్వ చొరవతో ప్రాజెక్టు శరవేగంగా పూర్తవుతుంటే.. క్రెడిట్ చోరీ అంటూ అవాకులూచవాకులూ మాట్లాడుతున్నారు. మంత్రులు అప్రమత్తంగా ఉండి.. వైకాపా కుట్రల్ని, కుయుక్తుల్ని తిప్పికొట్టాలి' అని పేర్కొన్నారు.

**సముద్రంలోకి పోయే నీళ్లను తెలుగు రాష్ట్రాలు వాడుకుంటే మేలు**

సముద్రంలోకి వృథగా పోయే నదీ జలాల్ని రెండు తెలుగు రాష్ట్రాలు ఉపయోగించుకుంటే మేలని చంద్రబాబు పేర్కొన్నారు. పోలవరం, నల్లమల సాగర్ ప్రాజెక్టులు పూర్తి చేసుకుంటే ఉభయ తెలుగు రాష్ట్రాలకు ఉపయోగపడతాయని ఆయన పేర్కొన్నారు. నీటి లభ్యత పెరిగితే స్థానిక వాతావరణ పరిస్థితులు, నేలల స్వభావాన్ని బట్టి లాభసాటిగా ఉండే కొత్త పంటల్ని సాగు చేసేలా రైతుల్ని ప్రోత్సహించవచ్చని చెప్పారు. -మిగతా 2లో

## తితిదే బోర్డు సభ్యత్వానికి జంగా కృష్ణమూర్తి రాజీనామా



(షణ్ముఖ వెలుగు, అమరావతి,జనవరి 09)

తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి సభ్యత్వానికి జంగా కృష్ణమూర్తి రాజీనామా చేశారు. తన రాజీనామా లేఖను ముఖ్యమంత్రి చంద్రబాబు, తితిదే బోర్డు ఛైర్మన్ బీఆర్ నాయుడికి పంపించినట్లు విజయవాడలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన వెల్లడించారు. "2005లో తిరుమల బాలాజీనగర్‌లో ప్లాట్ నెంబరు-2ను డొనేషన్ స్కీం కింద 500 గజాల స్థలం కేటాయించారు. ఇందులో 12 గదులతో అతిథి గృహం నిర్మించేందుకు ట్రస్టు ఏర్పాటు చేశా. ఒక గది మినహా మిగిలిన -మిగతా 2లో

## అమరావతిపై మళ్లీ విషం కక్కిన జగన్



(షణ్ముఖ వెలుగు, అమరావతి,జనవరి 09)

అధికారంలో ఉన్న ఐదేళ్లూ అమరావతిని సర్వనాశనం చేయడమే లక్ష్యంగా కుట్రలు చేసిన వైకాపా అధ్యక్షుడు జగన్ ఇప్పటికీ రాజధానిపై విషం కక్కడం మానలేదు. అవాకులు, చవాకులతో మరోసారి రాష్ట్ర ప్రజల్ని తప్పుదారి పట్టించే ప్రయత్నం చేశారు. గురువారం జాతీయ మీడియాతో మాట్లాడుతూ అమరావతిపై జగన్ విద్వేషం వెళ్లగక్కారు.

**ఈ మహానగరాలన్నీ ఇలానే..** చంద్రబాబు రివర్ బేసిన్‌లో సోకాల్డ్ రాజధాని కట్టాలనుకుంటున్నారని జగన్ వ్యాఖ్యానించారు. కానీ.. మానవచరిత్రలో గొప్ప నాగరికతలన్నీ నదీతీరాల వెంబడే విలసిల్లాయి. లండన్ (థేమ్స్ నది), న్యూయార్క్ (హడ్సన్), కైరో (నైలు) బాగ్దాద్ (టైగ్రిస్), మాస్కో (మొస్క్వా), బెర్లిన్ (స్ప్రీ), షాంఘై (హువాంగ్‌పు) రోమ్ (టైబర్)... ఇలా అనేక మహానగరాలు నదీ తీరాల్లోనే అభివృద్ధి చెందాయి. మన దేశ రాజధాని దిల్లీ యమునా నది ఒడ్డున ఉంది. కోల్‌కతా, లఖ్‌నవూ, వారణాసి, కాన్పూర్, పట్నా, ప్రయాగ్‌రాజ్, ఆగ్రా, మథుర, నాసిక్, కటక్ లాంటి నగరాలన్నీ నది ఒడ్డునే ఉన్నాయి. తాగు నీరు, వ్యవసాయం, రవాణా వంటివాటికి అనుకూ లంగా ఉంటుందన్న ఉద్దేశంతో నదీతీరంలో మహా నగరాల నిర్మాణం జరిగింది. కృష్ణా నదికి ఒక ఒడ్డున విజయవాడ ఉన్నప్పుడు, మరో ఒడ్డున అమ రావతిని నిర్మిస్తే జగన్‌కు వచ్చిన ఇబ్బందేంటి? రాజధాని నిర్మాణానికి ఎన్జీటీ కూడా గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది.

**హైకోర్టు స్పష్టంగా చెప్పినా..** రాష్ట్రానికి ఏకైక రాజధానిగా అమరావతినే కొనసాగించాలని, నిర్దేశిత గడువులోగా నిర్మాణం పూర్తిచేయాలని హైకోర్టు స్పష్టంగా చెప్పినా పట్టించుకోని జగన్.. -మిగతా 2లో

## ఉపాధి పథకం పేరు మార్చు తగదు

(షణ్ముఖ వెలుగు, అమరావతి,జనవరి 09)




మాట్లాడుతున్న మాణికం ఠాకూర్

మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరు మార్చడాన్ని కాంగ్రెస్ పార్టీ వ్యతిరేకిస్తోందని ఆ పార్టీ ఏపీ వ్యవహారాల ఇన్‌ఛార్జి మాణికం ఠాకూర్ పేర్కొన్నారు. గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరు మార్పునకు వ్యతిరేకంగా గురువారం విజయవాడలోని ఆంధ్రరత్నభవన్‌లో పీసీసీ రాష్ట్ర స్థాయి సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్రం ఈ పథకం పేరుతో పాటు నిబంధనలూ మార్చిందని.. దీంతో -మిగతా 2లో

## ముందు మీ దేశంపై దృష్టి పెట్టండి ట్రంప్ తీరుపై ఖమేనీ

(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ,జనవరి 09)



ఇరాన్‌లో ప్రభుత్వానికి వ్యతిరేకంగా చోటుచేసుకుంటున్న అల్లర్లపై ఆ దేశ సుప్రీం లీడర్ అయతొల్లా అలీ ఖమేనీ స్పందించారు. తమ దేశంలో ఆందోళనకారులను హెచ్చరించిన ఆయన.. విదేశీ శక్తుల చేతుల్లో కిరాయి సైనికుల్లా వ్యవహరించే వారిని సహించే ప్రసక్తే లేదన్నారు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌ను ఉద్దేశిస్తూ.. ఇతర దేశాలకు చెప్పే ముందు సొంత దేశంపై దృష్టి పెట్టాలని హితవు పలికారు. ఈ మేరకు ఆయన ఓ వీడియో సందేశాన్ని విడుదల చేశారు. ఇతర దేశాధ్యక్షుడిని సంతోష పెట్టేందుకు సొంత వీధులను నాశనం చేసుకుంటున్నారంటూ ఆందోళనకారులను ఉద్దేశించి వ్యాఖ్యానించారు.ప్రవాసంలో తలదాచుకున్న యువరాజు రెజా పహ్లావి (గతంలో అమెరికా మద్దతుతో దేశాన్ని పాలించిన 'షా' వారసుడు) ఇచ్చిన పిలుపు మేరకు ఇరాన్‌లో ఆందోళనకారులు పెద్ద ఎత్తున రోడ్లపైకి వచ్చి నిరసనలు చేపట్టారు. -మిగతా 2లో

## మోదీ - ట్రంప్ ఎనిమిది సార్లు మాట్లాడుకున్నారు: భారత్

(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ,జనవరి 09)

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో భారత ప్రధాని నరేంద్ర మోదీ నేరుగా మాట్లాడకపోవడమే వాణిజ్య ఒప్పందం కార్యరూపం దాల్చకపోవడానికి కారణమని అమెరికా వాణిజ్య మంత్రి హొవార్డ్



లుట్నిక్ చేసిన వ్యాఖ్యలపై భారత్ స్పందించింది. ఇరుదేశాలకు సంబంధించి వివిధ అంశాల్లో గతేడాది ప్రధాని మోదీ, ట్రంప్ ఎనిమిది సార్లు ఫోన్‌లో సంభాషించుకున్నారని భారత విదేశాంగ శాఖ స్పష్టం చేసింది. రష్యా చమురు కొనుగోలు చేసే దేశాలపై అమెరికా అదనపు ఆంక్షలు విధించే బిల్లుపైనా అవగాహన ఉందని, పరిణామాలను నిశితంగా పరిశీలిస్తున్నామని తెలిపింది.

**కట్టుబడి ఉన్నాం..** "అమెరికా వాణిజ్య మంత్రి వ్యాఖ్యలు చూశాం. ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందంపై చర్చించేందుకు గతేడాది -మిగతా 2లో

షణ్ముఖ వెలుగు
ePaper
www.shanmukhavelugu.com
2 | 10.01.26
శనివారం

# ఆధ్యాత్మిక విధ్వంసానికి జగన్ కుట్ర

2029కి యూనిట్ విద్యుత్‌పై రూ.1.19 తగ్గిస్తాం

గతంలో ఎన్నడూ లేని విధంగా విద్యుత్ ఛార్జీలను యూనిట్‌కు 13 పైసలు తగ్గించామని, మార్చి నాటికి మొత్తం 39 పైసలు తగ్గించాలన్నది లక్ష్యమని చంద్రబాబు తెలిపారు. 2029 నాటికి యూనిట్‌పై రూ.1.19 తగ్గిస్తామన్నారు. విద్యుత్ ఛార్జీలు తగ్గించడంతో పాటు వైకాపా ప్రభుత్వ హయాం నాటి రూ.4,498 కోట్ల ట్రూఅప్ ఛార్జీల భారాన్ని ప్రజలపై వేయకుండా ప్రభుత్వమే భరిస్తోందని సీఎం పేర్కొన్నారు. విద్యుత్ ఛార్జీలు తగ్గించాలంటే ఉత్పత్తి బాగా పెరగాలని, పంపిణీ నష్టాలు తగ్గాలని, కొత్త సబ్ స్టేషన్లు, విద్యుత్‌లైన్లు వంటి మౌలిక వసతులు మెరుగుపరుచుకోవాలని చెప్పారు. పీఎం కుసుమ్ ప్రాజెక్టును వచ్చే ఏడాది వేసవి నాటికి నూరు శాతం పూర్తి చేయాలన్నారు. రాష్ట్ర ఆర్థిక పురోభివృద్ధిపై ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి పీయూష్ కుమార్ ప్రజంటేషన్ ఇచ్చారు. సీఎం మాట్లాడుతూ దేశంలో మరే రాష్ట్రం చేయని విధంగా ప్రతి నెలా రాష్ట్ర జీఎస్‌డీపీని లెక్కిస్తున్నామని తెలిపారు. సీఎం చెప్పిన ఇతర అంశాలివీ..

మంత్రులు సాంకేతిక పరిజ్ఞానం పెంచుకోవాలి మంత్రులు సాంకేతిక పరిజ్ఞానం పెంచుకోవాలి. ఆర్థిక అంశాలపైనా లోతైన అవగాహనతో మాట్లాడాలి.

ప్రపంచంలో జలరవాణా అత్యంత చౌక. రాష్ట్రంలో సముద్రతీరం ఉన్న ప్రతి జిల్లాలోనూ పోర్టులు అభివృద్ధి చేసి, రాష్ట్రాన్ని లాజిస్టిక్ హబ్‌గా తీర్చిదిద్దుతాం. ఉపరితల జలరవాణా ప్రాజెక్టును ప్రైవేటు భాగస్వామ్యంతో చేపడతాం. కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యమిస్తున్న పీపీపీ విధానాన్ని అందిపుచ్చుకోవడంలో ఏపీ మొదటి స్థానంలో ఉంది. కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక ఈ విధానంలో 270 ప్రాజెక్టులు చేపట్టాం. 2026-27లో పారిశుధ్యం, నీటి సరఫరా ప్రాజెక్టుల్ని దీనికింద చేపడతాం.

పర్యాటక హబ్‌గా సూర్యలంక : బాపట్ల జిల్లాలోని సూర్యలంకను పర్యాటక హబ్‌గా తీర్చిదిద్దుతాం. అక్కడ ఇప్పటికే 1,100 హోటల్ గదులున్నాయి. కొత్తగా ఒక త్రీస్టార్, రెండు ఫైవ్‌స్టార్ హోటళ్ల నిర్మాణానికి స్థలాలు కేటాయించాం. రెండేళ్లలో అవి అందుబాటులోకి వస్తాయి. సూర్యలంక హైదరాబాద్‌కు దగ్గరగా ఉండటంతో అక్కడి నుంచి ఎక్కువగా పర్యాటకులు వస్తారు. వైకాపా హయాంలో వచ్చిన చెడ్డపేరును తొలగించి, పెట్టుబడులకు రాష్ట్రం అత్యంత అనుకూలమైన ప్రదేశమన్న బ్రాండ్ ఇమేజ్‌ను చాలా త్వరగా తీసుకురాగలిగాం. దాన్ని మరింతగా పెంచుకోవాలి. ఇప్పటి వరకు ఒప్పందాలు జరిగిన ప్రాజెక్టులన్నీ ఆచరణలోకి వచ్చేలా అధికారులతో మంత్రులు సమన్వయం చేసుకోవాలి. ఫెర్రోఅల్లాయ్స్ పరిశ్రమలు ఏడాదిలోగా సొంత విద్యుత్ ప్లాంట్‌లు, బ్యాటరీ స్టోరేజీ ఏర్పాటు చేసుకునేలా ప్రోత్సహిస్తాం. ఈలోగా వారికి విద్యుత్ రాయితీలు ఇస్తాం. ఈసారి రికార్డు స్థాయిలో ధాన్యం సేకరించాం. కోకో, మామిడి, ఉల్లి, బ్లాక్‌బర్లీ పొగాకు వంటి వంటలు సాగు చేసిన రైతుల్నీ ప్రభుత్వం ఆదుకుంది.

## డాక్టర్ సుధాకర్ కుమారుడికి ఉద్యోగం.. కూటమి ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనం: అనిత

శాఖలో జూనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న సుధాకర్ కుమారుడు లలిత్‌ప్రసాద్‌కు ఉద్యోగ హోదా పెంచి గ్రూప్-2 సేవల కింద రెవెన్యూ శాఖలో డిప్యూటీ తహసీల్దారుగా నియమించింది. ఈ నేపథ్యంలో అనిత స్పందించారు. మాస్క్ అడిగినందుకు జగన్ ప్రభుత్వం ఆనాడు సుధాకర్‌ను ఎంతలా చిత్రహింసలకు గురిచేసిందో ప్రజలంతా చూశారని అనిత అన్నారు. ఆయనతో పాటు ఆ కుటుంబం పడిన మానసిక వేదనను ప్రత్యక్షంగా చూశానని గుర్తుచేశారు. జగన్ దురహంకారానికి బలైన సుధాకర్‌ను తిరిగి తీసుకురాలేమని.. ఆయన కుమారుడికి డిప్యూటీ తహసీల్దార్ ఉద్యోగం ఇవ్వాలని క్యాబినెట్ నిర్ణయించడం దళితుల పట్ల కూటమి ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనమని చెప్పారు. ఇచ్చిన హామీ మేరకు సీఎం చంద్రబాబు బాధ్యత తీసుకుని సుధాకర్ కుటుంబానికి న్యాయం చేశారన్నారు.

## 'ఐప్యాక్' ఆఫీస్‌లో ఈడీ సోదాలు.. మమత మెగా ర్యాలీ

కార్యాలయాలపై నిన్న ఈడీ దాడులను నిరసిస్తూ కేంద్ర హోంమంత్రి అమిత్ షా కార్యాలయం బయట తృణమూల్ ఎంపీలు ఇప్పటికే నిరసన చేపట్టిన సంగతి తెలిసిందే. కోల్‌కతాలోని సాల్ట్‌లేక్ ప్రాంతంలో ఉన్న ఐ-ప్యాక్ కార్యాలయంలో, దిల్లీ లోని

## మొదటి పేజీ తరువాయి

నాలుగు చోట్ల గురువారం ఉదయం ఏడు గంటల నుంచే ఏకకాలంలో ఈడీ సోదాలు చేసింది. కొన్ని హవాలా లావాదేవీలు, నగదు వ్యవహారాలు ప్రతీక్ జైన్ ద్వారా జరిగినట్లు నిర్దిష్ట ఆధారాలు ఉన్నాయని ఈడీ చెబుతోంది. బొగ్గు స్మగ్లింగ్ రాకెట్‌తో సంబంధం ఉన్న ఒక హవాలా ఆపరేటర్ ద్వారా ఐ-ప్యాక్‌కు చెందిన 'ఇండియన్ పీఏసీ కన్సల్టింగ్ ప్రై.లి.'కు రూ.కోట్లలో లావాదేవీలు జరిగాయని ఈడీ వర్గాలు వెల్లడించాయి. సోదాల గురించి తెలిసిన వెంటనే జైన్ నివాసానికి మమత హుటాహుటిన చేరుకున్న సంగతి తెలిసిందే. రాజకీయ దురుద్దేశంతోనే ఈ సోదాలు జరిగాయని, ఇవి రాజ్యాంగ విరుద్ధమని దీదీ మండిపడ్డారు. "మా పార్టీ పత్రాలను, హార్డ్‌డిస్క్‌లను ఈడీ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. వాటిలో అసెంబ్లీ ఎన్నికల అభ్యర్థుల సమాచారం కూడా ఉంది. అందుకే వాటిని నేను వెనక్కి తెచ్చేశాను" అని మమత తెలిపారు. అయితే, చట్టపరమైన దర్యాప్తును మమత అడ్డుకున్నారని, ఆమెతో కలసి రాష్ట్ర పోలీసులు కీలక ఆధారాలను బలవంతంగా తీసుకుపోయారని దిల్లీలోని ఈడీ కార్యాలయం ఆరోపించింది. ఈ పరిణామాలపై ఇరు వర్గాలూ కోర్టును ఆశ్రయించాయి. ఈ వ్యవహారంలో తక్షణ విచారణ చేపట్టాలని కలకత్తా హైకోర్టు (ఝుశ్రీఎఝు ఎఱస్త్రష్ట్ర జశీబతీ)ను ఈడీ కోరింది. అయితే దీనిపై న్యాయస్థానం ఇంకా ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు.

## పిఠాపురం వచ్చి గొడవలు చేద్దామనుకుంటే ఏరివేస్తా: పవన్‌కల్యాణ్

బూతులు తిట్టడం, కేసులు పెట్టడం చేశారు. పిఠాపురంలో మళ్లీ అలాంటివి తెచ్చే ప్రయత్నం జరుగుతోంది. శాంతి భద్రతల విషయంలో పోలీసులు కఠినంగా వ్యవహరించాలి. నా మాటలు మెత్తగా.. చేతలు గట్టిగా ఉంటాయి. నన్ను అన్నా.. పార్టీని అన్నా భరిస్తా. ప్రజల మధ్య వైషమ్యాలు సృష్టించే వారిని మాత్రం క్షమించను. సీఎం చంద్రబాబు అనుభవం రాష్ట్రానికి చాలా అవసరం. కూటమి నేతలు పొత్తులను బలహీనం చేసే ప్రయత్నం చేయొద్దు. ప్రజలను ఎలా కాపాడాలి అనే అంశంపై నాకు, చంద్రబాబుకు పూర్తి అవగాహన ఉంది" అని పవన్ అన్నారు.

## తితిదే బోర్డు సభ్యత్వానికి జంగా కృష్ణమూర్తి రాజీనామా

11 గదులు భక్తులకు ఇచ్చేందుకు, నిర్వహణ ట్రస్టు చూసేలా.. ఒక గది ట్రస్టుకు ఉండేలా ప్రణాళిక రూపొందించాం. అప్పట్లో డబ్బులు సర్దుబాటు కాక నిర్మాణం ప్రారంభించలేకపోయా. డొనేషన్ చెల్లింపునకు గడువు పెంచాలని కోరా.. ఆ మేరకు జీవో కూడా జారీ అయింది. ఈవోగా ధర్మారెడ్డి ఉన్న సమయంలో రూ.60 లక్షల వరకు డొనేషన్ చెల్లించా. అప్పట్లో నేను తెలుగుదేశం పార్టీలో చేరేందుకు ప్రయత్నిస్తున్న సమయంలో.. నా డొనేషన్ వెనక్కి ఇచ్చేసి, ప్రతిపాదన తిరస్కరించారని చెప్పారు. బోర్డు సభ్యుడిగా నాకున్న అవకాశాన్ని సద్వినియోగం చేసుకునేందుకు, భక్తి భావంతో స్థలం తనకు రీ ఎలాట్ చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబును కలిసి విజ్ఞప్తి చేశా. ఈ విషయాన్ని పరిశీలన కోసం తితిదే బోర్డుకు పంపారు. బోర్డులో.. భానుప్రకాష్‌రెడ్డి మినహా మిగతా సభ్యులంతా సమ్మతించారు. ఈ తీర్మానం ప్రభుత్వానికి పంపించారు. బోర్డు నిర్ణయం తీసుకోవాలని ప్రభుత్వం సూచించింది. బోర్డులో అంతర్గతంగా జరుగుతున్న చర్చపై ఓ పత్రికలో నా వ్యక్తిత్వాన్ని దెబ్బతీసేలా కథనం రావడంతో మనస్తాపం చెందా. ప్రభుత్వానికి, ముఖ్యమంత్రికి ఇబ్బంది రాకూడదనే రాజీనామా చేశా. స్థలం రీఎలాట్ విషయంలో మంత్రివర్గ సమావేశంలో ఏం చర్చ జరిగిందో నాకు తెలియదు" అని జంగా కృష్ణమూర్తి తెలిపారు.

## అమరావతిపై మళ్లీ విషం కక్కిన జగన్

తాను అధికారంలో ఉన్నన్నాళ్లూ అదే పాట పాడారు. అధికారం పోయినా అమరావతి విషయంలో ఆయన వైఖరిలో మార్పులేదని మరోసారి రుజువైంది.

ఊసరవెల్లి కూడా సిగ్గుపడుతుందేమో!

అమరావతిపై నాలుక మడతేయడం, మాటమార్చేయడం జగన్‌కు వెన్నతో పెట్టిన విద్య. గుంటూరు-విజయవాడ మధ్య 35 వేల ఎకరాల్లో రాజధాని నిర్మించాలని, రాజధానిగా అమరావతి తమకు ఆమోదయోగ్యమేనని ప్రతిపక్ష నేత హోదాలో అసెంబ్లీ సాక్షిగా చెప్పిన జగన్... 2019 ఎన్నికల వరకు అదే పాట పాడారు. రాష్ట్ర రాజధానిగా అమరావతినే కొనసాగిస్తామని 2019 ఎన్నికల సమయంలోనూ జగన్, వైకాపా నాయకులు ఢంకా భజాయించి చెప్పారు. అసెంబ్లీ, సచివాలయం, హైకోర్టు.. ఈ మూడూ ఎక్కడుంటే అదే రాజధాని అని జగన్ ఒక సభలో చెప్పారు.

2019 ఎన్నికల్లో ఓట్ల కోసం నటించిన జగన్... గెలిచాక అసలు రూపం బయటపెట్టారు. మూడు రాజధానుల పేరుతో అమరావతిని సర్వనాశనం చేసేందుకు నడుం కట్టారు. 2024 ఎన్నికల్లో తల బొప్పి కట్టడంతో... మూడు రాజధానులపై తమ పార్టీలో చర్చించుకుని తమ విధానం ప్రకటిస్తామని బొత్స సత్యనారాయణ, వైవీ సుబ్బారెడ్డి వేర్వేరు సందర్భాల్లో చెప్పారు. వైకాపా మళ్లీ అధికారంలోకి వస్తే సీఎంగా జగన్ అమరావతిలోనే ఉంటారని, విశాఖ వెళ్లరని 2025 సెప్టెంబరు 13న సజ్జల రామకృష్ణారెడ్డి తెలిపారు. వైకాపా నాయకుల నిజస్వరూపమేంటో, అమరావతిపై వారి వైఖరేంటో జగన్ తాజా వ్యాఖ్యలతో మరోసారి స్పష్టమైంది.

## ఉపాధి పథకం పేరు మార్పు తగదు

13 కోట్ల మంది పని కోల్పోతారని వాపోయారు. ఈ చర్యలను నిరసిస్తూ మహాత్మాగాంధీ నరేగా బచావో సంగ్రామం ప్రారంభిస్తున్నట్లు వెల్లడించారు. ఈ నెల 11 నుంచి దేశ వ్యాప్తంగా 700 జిల్లాల్లో 7 లక్షల మంది కాంగ్రెస్ శ్రేణులు నిరాహార దీక్ష చేయనున్నారని తెలిపారు. ఏఐసీసీ నాయకుడు కొప్పుల రాజు మాట్లాడుతూ భాజపా తెచ్చిన కొత్త చట్టంతో రాష్ట్రంలో 75 లక్షల మందికి పని హక్కు పోతుందన్నారు. కేంద్ర నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ గ్రామ పంచాయతీల్లో చర్చాగోష్ఠులు నిర్వహిస్తామని, అసెంబ్లీ ముట్టడి, ధర్నాలు చేస్తామన్నారు. సమావేశంలో పార్టీ సీనియర్ నేతలు జేడీ శీలం, మస్తాన్‌వలీ, పాలక్‌వర్మ, గిడుగు రుద్రరాజు, ప్రసాద్, చింతా మోహన్, నరహరిశెట్టి నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## ముందు మీ దేశంపై దృష్టి పెట్టండి: ట్రంప్ తీరుపై ఖమేనీ

మొదలైన ఈ నిరసనలు శుక్రవారం ఉదయం వరకు కొనసాగాయి. ఇంటర్నెట్, టెలిఫోన్ సేవలను ప్రభుత్వం నిలిపేసినప్పటికీ ఆందోళనకారులు పెద్ద ఎత్తున పాల్గొనడం గమనార్హం. ఈ నేపథ్యంలోనే స్పందించిన సుప్రీం లీడర్.. యువత ఏకతాటిపై ఉండాలని, దేశం ఐకమత్యంగా ఉన్నప్పుడే ఎలాంటి శత్రువునైనా ఎదుర్కోవచ్చన్నారు.

## మోదీ - ట్రంప్ ఎనిమిది సార్లు మాట్లాడుకున్నారు: భారత్

ఫిబ్రవరి 13 నాటికే ఇరుదేశాలు కట్టుబడి ఉన్నాయి. అప్పటి నుంచి పరస్పర ప్రయోజనం చేకూరే వాణిజ్య ఒప్పందం కోసం ఇరుపక్షాలు పలుమార్లు సంప్రదింపులు జరిపాయి. వీటి గురించి అమెరికా వాణిజ్య మంత్రి వ్యాఖ్యల్లో స్పష్టత లేదు. అనేకసార్లు ఒప్పందానికి దగ్గరగా వచ్చాం. ఇప్పటికీ దీనిపై ముందుకు వెళ్లేందుకు ఆసక్తిగా ఉన్నాం. గతేడాది ఎనిమిది సందర్భాల్లో ప్రధాని మోదీ, అధ్యక్షుడు ట్రంప్ ఫోన్‌లో సంభాషించుకున్నారు" అని భారత విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి రణధీర్ జైస్వాల్ పేర్కొన్నారు.

ముందు మీ దేశంపై దృష్టి పెట్టండి: ట్రంప్ తీరుపై ఖమేనీ

మైనార్టీల్లో మరింత భయం.."బంగ్లాదేశ్‌లో మైనార్టీలు, వారి ఇళ్లు, వ్యాపారాలపై వరుస దాడులు జరుగుతున్నాయి. ఈ అంశాన్ని గతంలోనే ప్రస్తావించాం. వీటిని వెంటనే పరిష్కరించాల్సిన అవసరం ఉంది. వ్యక్తిగత లేదా రాజకీయ వివాదాలుగా కొట్టిపారేసే ప్రయత్నాలు చేస్తే నేరస్థులు మరింత రెచ్చిపోయేందుకు కారణమవుతాయి. మైనార్టీల్లో మరింత భయాన్ని, అభద్రతా భావాన్ని పెంచుతాయి" అని భారత విదేశాంగ శాఖ వెల్లడించింది.

ఇంధన భద్రతే ముఖ్యం..

అమెరికా కాంగ్రెస్‌లో ప్రవేశపెట్టనున్న 500 శాతం సుంకాల విధింపు బిల్లు గురించి అవగాహన ఉందని, ప్రస్తుత పరిణామాలను నిశితంగా గమనిస్తున్నామని భారత్ వెల్లడించింది. చమురు అంశంపై తమ వైఖరి అందరికీ తెలిసిందేనని పేర్కొంది. ప్రపంచ మార్కెట్ల పరిస్థితులకు అనుగుణంగా స్పందిస్తున్నట్లు తెలిపింది. భారతీయుల ఇంధన భద్రత కాపాడటం తమ బాధ్యత అని భారత విదేశాంగ శాఖ స్పష్టం చేసింది.

## క్షేత్రస్థాయి సిబ్బంది పనితీరుతోనే అభివృద్ధి

### జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్




(షణ్ముఖ వెలుగు, బాపట్ల, జనవరి 9)

క్షేత్రస్థాయి సిబ్బంది పని తీరుతోనే వ్యవసాయ రంగం, తద్వారా జిల్లా పురోభివృద్ధిలో పయనిస్తుందని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ తెలిపారు. జాతీయ ఆహార భద్రత, పోషకాహార లోపం నివారణ ప్రత్యేక కార్యక్రమాలపై మండల వ్యవసాయ అధికారులతో శుక్రవారం స్థానిక రైల్వే స్టేషన్ ఎదురుగా ఉన్న రైస్ మిల్లర్ల అసోసియేషన్ హాల్‌లో సమావేశం జరిగింది. అనంతరం మండల వ్యవసాయ అధికారులు రూపొందించిన నూతన సంవత్సరం డైరీ, క్యాలెండర్, వీఏవోలు రూపొందించిన క్యాలెండర్ లను కలెక్టర్ విడుదల చేశారు. యూరియా అధికంగా వినియోగించడంతో వచ్చే నష్టాలపై అవగాహన కల్పిస్తూ రూపొందించిన గోడపత్రాలను కలెక్టర్ ఆవిష్కరించారు. ప్రభుత్వ అధికారుల్లో నాయకత్వ లక్షణాలు మరింత మెరుగుపడాలని కలెక్టర్ చెప్పారు. అవి తక్కువగా ఉండడంతోనే ఆశించిన స్థాయిలో పురోగతి సాధించలేక పోతున్నామన్నారు. ప్రభుత్వ అధికారులకు ఉన్న అధికారాలను కాగితాలకు పరిమితం చేయడం కాదని సంక్షేమ ఫలాలు అట్టడుగున ఉన్న వారికి అందించడమే ముఖ్యమన్నారు. మీరు పట్టుదల, చిత్తశుద్ధితో పని చేస్తే జిల్లా ముందుకు వెళ్తుందన్నారు. ప్రభుత్వ విధానాలకు అనుగుణంగా పనిచేయాలన్నారు. వ్యవసాయ రంగంలో ఎప్పటికప్పుడు ఆధునీకరణను సంతరించుకుంటూ అధికారులు బాధ్యతతో విధులు నిర్వహించాలన్నారు. బాపట్ల జిల్లా 20 మండలాలైన తరువాత వ్యవసాయ శాఖతో తొలి సమావేశం నిర్వహించడం సంతోషదాయకం అన్నారు. రైతులకు అందించే సేవలపై రాష్ట్ర ప్రభుత్వం ప్రజాభిప్రాయ సేకరణ, స్పందన తెలుసుకోవడానికి ఐవీఆర్ఎస్ విధానాన్ని ప్రవేశ పెట్టినట్లు వివరించారు. ప్రభుత్వం నిశితపరిశీలన చేస్తున్న విషయాలను అధికారులు గుర్తించుకోవాలన్నారు. ఏ గ్రామంలోనైనా ఆర్ఎస్ కె లలో సేవలు తక్కువగా ఉంటే వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. యూరియా సంక్షోభం నుంచి బాపట్ల జిల్లా బయటికి వచ్చినట్లు జిల్లా వ్యవసాయశాఖ ఇన్చార్జి అధికారి అన్నపూర్ణ తెలిపారు. సమస్య పునరావృతం కాకుండా సమగ్ర ప్రణాళికతో ముందుకు వెళ్తున్నామన్నారు. ఒత్తిడి నుంచి బయటికి వచ్చినట్లు వివరించారు. ప్రభుత్వ విధానాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని సూచించారు. ఈ వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు ధనరాజ్, మండల వ్యవసాయ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## కరేడు భూసేకరణ విషయంలో అపోహలు వద్దు

(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, జనవరి 9)

ఉలవపాడు మండలం కరేడు గ్రామంలో చేపట్టిన భూసేకరణ విషయంలో రైతులు అపోహలను నమ్మవద్దని భూసేకరణ విభాగం స్పెషల్ డిప్యూటీ కలెకర్లు నాగిరెడ్డి, నాసరయ్యలు స్పష్టం చేశారు. భూసేకరణలో రైతులకు సత్వర పరిహారం అందించేందుకు వీలుగా ప్రభుత్వం ఉలవపాడులో ప్రత్యేకంగా కార్యాలయాన్ని ఏర్పాటు చేశారని రైతులు తమ సమస్యలు , అనుమానాలు నేరుగా కలిసి పరిష్కరించుకోవాలని తెలిపారు. ఇటీవల కొన్ని ప్రసార మాధ్యమాలు, సోషల్ మీడియా గ్రూపుల్లో రైతులకు అపోహలకు గురిచేసేలా అసత్య ప్రచారం చేస్తున్నారని, వాటిని నమ్మవద్దని స్పష్టం చేశారు. భూములు ఇచ్చేందుకు అంగీకార పత్రం ఇచ్చిన రైతులకు ప్రభుత్వం ప్రతి ఎకరా భూమికి రూ.20 లక్షలు చెల్లించేలా పరిహారం నిర్ణయించిందని, కొన్ని మాధ్యమాల్లో రూ.22 లక్షలు అని, ఇంకా పెరుగుతుందని అసత్య ప్రచారం చేస్తున్నారని, పరిహారం రూ.20 లక్షలకు మించి పెంచే అవకాశం లేదని వివరించారు. అలాగే ప్రస్తుతం వరి పంట సాగులో ఉన్న పరిస్థితుల్లో రైతుల్లో కొంత అనుమానాలు ఉన్నట్లు తమ దృష్టికి వచ్చిందని, భూములు ఇస్తే పంట తొలగిస్తారనే అసత్య ప్రచారం కూడా జరుగుతోందని, ఎట్టి పరిస్థితుల్లో పంట పూర్తి అయ్యేవరకు తొలగించమని స్పష్టం చేశారు. భూసేకరణ ప్రక్రియ వేగవంతంగా జరుగుతోందని, ఇప్పటికే 2,395 ఎకరాల భూమిని రైతులు ఇచ్చేందుకు అంగీకరించి పత్రాలను అందించారని తెలిపారు. ఇప్పటికే 1100 ఎకరాల భూములకు సంబంధించి రూ.230 కోట్లు పరిహారం చెల్లించినట్లు తెలిపారు. కొన్ని భూములకు సంబంధించిన రికార్డులు, డాక్యుమెంట్లు సక్రమంగా లేవని, వంశపారంపర్యంగా వస్తున్న భూములను ఆన్లైన్‌లో మార్చుకోకపోవడం వల్ల వాటి పై దృష్టి పెట్టి పరిస్కరిస్తున్నట్లు తెలిపారు. రైతులు ఎలాంటి వివరాలు కావాలన్నా ఉలవపాడు భూసేకరణ ప్రత్యేక కార్యాలయం అధికారులను నేరుగా సంప్రదించాలని ప్రత్యేక డిప్యూటీ కలెకర్లు నాగిరెడ్డి , నాసరయ్యలు తెలిపారు.

## ఆర్‌టిసి ఆధ్వర్యంలో రోడ్డు భద్రతపై విద్యార్థులకు అవగాహన

(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, జనవరి 9)




కనిగిరి మున్సిపాలిటీ పరిధిలోని చింతలపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా శుక్రవారం ఆంధ్రప్రదేశ్ రోడ్డు రవాణా సంస్థ, కనిగిరి డిపో ఆధ్వర్యంలో డిపో మేనేజర్ మహమ్మద్ సయనా బేగం విద్యార్థులకు రోడ్డు భద్రతకు సంబంధించిన అంశాల పై అవగాహన కల్పించారు. రోడ్డు భద్రతా నియమాలను ప్రతి ఒక్కరు పాటించాలన్నారు. ట్రాఫిక్ సిగ్నల్స్ పాటిస్తూ రోడ్డు ప్రమాదాలను నివారించాలన్నారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్, కారు నడిపేవారు సీటు బెల్టులు ధరించాలన్నారు. రోడ్డు భద్రతా నియమాలు పాటిస్తే ఎలాంటి ప్రమాదాలు చోటు చేసుకోవని సూచించారు. డాక్టర్ సుబ్బారెడ్డి రోడ్డు ప్రమాదాలలో తీసుకోవలసిన జాగ్రత్తలు, ప్రథమ చికిత్స పై అవగాహన కలిగించారు. ఈ సందర్భంగా పిల్లల డాక్టర్ సుబ్బారెడ్డి విద్యార్థులకు పెన్నులు పంపిణి చేశారు. కార్యక్రమంలో హెచ్ఎం రామ శర్మ, ఉపాధ్యాయులు, గుడ్ హెల్ప్ రమేష్ బాబు, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

## గ్యాస్ వినియోగదారులు ఈకేవైసీ చేసుకోండి

(షణ్ముఖ వెలుగు, పొదిలి, జనవరి 9)

గ్యాస్ నెంబర్ ఆధార్ కార్డు, బ్యాంకు అకౌంట్‌తో లింక్, ఈకేవైసీ చేసుకోకపోవడం వలన కేంద్ర ప్రభుత్వం అందించే ఉజ్వల సిలిండర్ రాయితీ, రాష్ట్ర ప్రభుత్వం అందించే దీపం సిలిండర్ రాయితీ సొమ్ము చాలా మంది వినియోగదారులకు రావడం లేదని తమ దృష్టికి వచ్చినట్లు కరుణ ఇండేన్ గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకులు శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. రాయితీ సొమ్ము రాని వారు తప్పనిసరిగా ఈకేవైసీ చేసుకోవాల్సి ఉంటుందన్నారు. కనుక ఇప్పటి వరకు ఈకేవైసీ చేసుకోని వినియోగదారులు వెంటనే మీ ఆధార్ కార్డును, బ్యాంక్ ఖాతా బుక్‌ను, గ్యాస్ బుక్‌ను తీసుకొని మా ఏజెన్సీ వద్దకు వచ్చిన యెడల ఈకేవైసీ చేసి సిలిండర్ రాయితీ సొమ్ము మీకు వచ్చేలా చేయగలమని వారు తెలిపారు. ఏజెన్సీ వద్దకు రాలేని వారు మీ గ్యాస్ డెలివరీ బాయ్స్‌ను సంప్రదించాలని కోరారు.

షణ్ముఖ వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు | తెలుగు దినపత్రిక
ప్రకాశం

# వాకా చేరిక పార్టీకి కొండంత బలం

**మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి**

**త్వరలో మరింత మంది వైసీపీ నాయకులు టీడీపీలోకి అంగరంగ వైభవంగా తెలుగుదేశం పార్టీలో చేరిన వాకా**

**పొదిలి నుండి అమరావతికి వాహనాలతో భారీ ర్యాలీ**

**ఎమ్మెల్యే కందుల, జిల్లా పార్టీ అధ్యక్షుడు ఉగ్ర ఆధ్వర్యంలో జిల్లా మంత్రి ఆనం సమక్షంలో పార్టీలో చేరిన వాకా**







**(షణ్ముఖ వెలుగు, పొదిలి, జనవరి 9)**

మర్రిపూడి ఎంపిపి వాకా వెంకట్‌రెడ్డి తెలుగుదేశం పార్టీలో చేరడం పొదిలి మండలానికి కొండంత బలమని మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి అన్నారు. శుక్రవారం మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి సూచనలతో మర్రిపూడి ఎంపిపి వాకా వెంకటరెడ్డి తెలుగుదేశం పార్టీలో చేరేందుకు సిద్ధమయ్యారు. మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో జిల్లా ఇన్చార్జి మంత్రి ఆనం రామనారాయణరెడ్డి సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. పొదిలి ప్రాంతంలో వైసీపీలో కీలకంగా ఉన్న వాకా వెంకటరెడ్డి మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి ఆధ్వర్యంలో జిల్లా పార్టీ అధ్యక్షులు, కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి సారథ్యంలో భారీగా వాహనాలతో ర్యాలీగా పొదిలి నుండి అమరావతికి తన అనుచరులు, మిత్రగణం, పొదిలి, కొనకనమిట్ల, మర్రిపూడి ప్రాంతాలకు చెందిన టిడిపి నాయకులు, పలువురు వైసీపీ నాయకులు, ఆయన అభిమానులు, కార్యకర్తలతో తరలి వెళ్లారు. ముందుగా పొదిలి పట్టణంలో మార్కాపురం అడ్డరోడ్డు నుండి ఆంజనేయ స్వామి గుడి వరకు పాదయాత్రగా వచ్చి అక్కడ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పట్టణంలో భారీగా వాహనశ్రేణితో ర్యాలీగా బయలుదేరి అమరావతి వెళ్లారు. తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో జిల్లా ఇన్చార్జి మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, జిల్లా పార్టీ అధ్యక్షులు ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి సమక్షంలో ఎమ్మెల్యే కందుల వాకాకు తెలుగుదేశం పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి మాట్లాడుతూ పొదిలిలో పండుగ వాతావరణం నెలకొందన్నారు. మర్రిపూడి ఎంపిపి వాకా వెంకటరెడ్డి వైసీపీ ని వీడి తెలుగుదేశం పార్టీలో నేడు చేరుతున్నారన్నారు. దుర్మార్గపు వైసీపీ పాలనను కాదని ఈ పాలన పట్ల మంచి అవగాహన, ప్రేమతో పార్టీలో చేరుతున్నారన్నారు. పార్టీలో చేరుతున్న వారిని వారి అనుచరగణానికి అభినందనలు తెలిపారు. రాబోయే రోజుల్లో పార్టీలో ఆయనకు సముచిత స్థానం కల్పించి గౌరవం దక్కేలా చూసుకుంటానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. వైసీపీ నుంచి తెలుగుదేశం పార్టీలోకి చేరికలు ప్రారంభమయ్యాయన్నారు. త్వరలోనే మరింత మంది వైసీపీ నాయకులు (తరువాయి 4లో...)

# కనిగిరి వైసీపీ నేతల పై సస్పెన్షన్ వేటు?




**నలుగురు నాయకుల పై వేటుకు పార్టీ సిద్ధమంటున్న వైసీపీ శ్రేణులు**

**మాజీ పిడిసిసి బ్యాంక్ ఛైర్మన్ పై జగన్‌కు దద్దాల వర్గం ఫిర్యాదు**

**కనిగిరిలో ఇదే చర్చ**

**(షణ్ముఖ వెలుగు, కనిగిరి, జనవరి 9)**

కనిగిరి నియోజకవర్గంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి ఓటు బ్యాంకు ఉంది. కానీ వైసీపీ నాయకుల మధ్య సమన్వయం లేదనే చెప్పవచ్చు. వైసీపీకి గత ఎన్నికల్లో కొందరు నాయకులు వ్యతిరేకంగా పని చేశారని వైసీపీలో చర్చ నడుస్తోంది. వైసీపీ మాజీ ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్‌కు కనిగిరి టిక్కెట్ ఇవ్వకపోవడంతో కనిగిరిలో పార్టీ అభ్యర్థి గెలుపుకు పని చేయకుండా కందుకూరు వెళ్ళి కాలక్షేపం చేసిన నాయకుల పై పార్టీ సస్పెన్షన్ వేటు వేసేందుకు సిద్ధంగా ఉందని ఆ పార్టీ శ్రేణుల్లో చర్చ సాగుతోంది. బుర్రా ముఖ్య అనుచరుడిగా ఉన్న డాక్టర్ పెరుగు మురళీకృష్ణ వైసీపీ పాలనలో మెడికల్ బోర్డు సభ్యులుగా ఉన్నారు. జిల్లా జడ్పీటిసిల సంఘం అధ్యక్షుడు గుంటక తిరుపతిరెడ్డి డాక్టర్ పెరుగు మురళికృష్ణలు వెలిగండ్ల మండలం వెదుళ్ళచెరువు. గత ఎన్నికల్లో డాక్టర్ పెరుగు మురళీకృష్ణ వైసీపీ కి వ్యతిరేకంగా పని చేశారని గుంటక వర్గం ఎన్నికల మరుసటి రోజు నుంచి పెరుగు పై ఫిర్యాదు చేస్తూనే ఉన్నారు. వైసీపీ జిల్లా ప్రధాన కార్యదర్శిగా పని చేసిన సానికొమ్ము రంగనాయకులరెడ్డి మాజీ ఎమ్మెల్యే బుర్రా హయాంలో అంతా తానై వ్యవహరించాడు. కానీ దద్దాల గెలుపుకు కృషి చేయకుండా కందుకూరులో బుర్రాకు గుమస్తా గిరి విధులు నిర్వర్తించాడని వైసీపీ శ్రేణులు ఆరోపిస్తున్నాయి. కనిగిరి మాజీ సింగిల్ విండో అధ్యక్షులు సంగు సుబ్బారెడ్డి కూడా మాజీ ఎమ్మెల్యే బుర్రా ముఖ్య అనుచరుడిగా ఉండి చిన్న ఇర్లపాడు పంచాయతీలో పార్టీకి వెన్నుపోటు పొడిచారని వైసీపీ నాయకులు ఆరోపిస్తున్నారు. పీసీపల్లి మండలం మురిగిమ్మి ఎంపిటిసి సభ్యులు చెరుకు సతీష్ కూడా తన స్వగ్రామం పెద్ద అలవలపాడులో వైసీపీ కి పని చేయకుండా కందుకూరు పట్టణంలో బుర్రాతో తిరిగాడని వైసీపీ నాయకులు అధిష్టానానికి ఫిర్యాదు చేశారు. వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు ఉప ఎన్నికల్లో సతీష్ గెలుపుకు వైసీపీ కృషి చేసింది. కానీ అలవలపాడులో జరిగిన ఓ హత్య కేసులో టిడిపి నాయకులను వేధించడంలో సతీష్ కీలకపాత్ర పోషించాడు. దాంతో టిడిపి నాయకులు సతీష్ పై ప్రతీకార చర్య తీసుకుంటారనే భయంతో టీడీపీతో అంటకాగుతున్నారని ఆ గ్రామ వైసీపీ నాయకులు ఆరోపిస్తున్నారు. వైసీపీ నాయకులు నలుగురు పై సస్పెన్షన్ వేటు వేయాలని ఇన్‌ఛార్జి దద్దాల నారాయణ యాదవ్ తన అనుచరలతో కలిసి పార్టీ జిల్లా అధ్యక్షులు బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి పై ఒత్తిడి తెస్తున్నట్లు సమాచారం. అయితే దద్దాలకు వ్యతిరేకంగా పని చేస్తున్న మాజీ పీడీసిసి బ్యాంకు ఛైర్మన్ వై ఎం ప్రసాద్‌రెడ్డి డాక్టర్ పెరుగు మురళికృష్ణను పార్టీ నుండి సస్పెన్షన్ చేయకుండా చేసేందుకు ప్రయత్నిస్తున్నారు. ఏది ఏమైనా పార్టీకి వెన్నుపోటు పొడిచి టిడిపితో మిలాఖత్ అయిన బుర్రా అనుచరులైన డాక్టర్ పెరుగు మురళీకృష్ణ, రంగనాయకులరెడ్డి, సంగు సుబ్బారెడ్డి, సతీష్ లను (తరువాయి 4లో...)

# అంబరాన్ని అంటిన సంక్రాంతి సంబరాలు



**సంక్రాంతి పండుగ విశిష్టతను చాటిన ప్రకాశం, మార్కాపురం జిల్లాల పోలీస్ శాఖ**

**ఆకట్టుకున్న రంగవల్లులు, అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు**

**(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, ఒంగోలు, జనవరి 9)**

పోలీస్ గ్రౌండ్స్‌లో నిత్యం కవాత్, డ్రిల్లులు వంటి శిక్షణ కార్యక్రమాలతో ఉండే వాతావరణం ఒక్కసారిగా మారిపోయింది. సంక్రాంతి వేడుకలలో భాగంగా జిల్లా ఎస్పీ వి హర్ష వర్ధన్‌రాజు ఆధ్వర్యంలో జిల్లా పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో ప్రకాశం, మార్కాపురం జిల్లాల మహిళ పోలీస్‌లు, వారి కుటుంబ సభ్యులతో కలసి వేడుకలలో పాల్గొన్నారు. ప్రధానంగా నిర్వహించిన ముగ్గుల పోటీలను ప్రకాశం జిల్లా ఎస్పీ సతీమతి శృతి దండు ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ప్రత్యేక అతిథులు ఒంగోలు పిటీసి ప్రిన్సిపాల్ రాధిక, జిల్లా కలెక్టర్ సతీమణి పి సుజాత, ఒంగోలు ఎమ్మెల్యే సతీమణి దామచర్ల నాగసత్యలత హాజరయ్యారు. ఈ సందర్భంగా పోలీస్ గ్రౌండ్స్‌లో ముగ్గుల పోటీలు, గొబెమ్మలు, ఎద్దుల బండ్ల, పొట్టేల ప్రదర్శన, గంగిరెద్దుల విన్యాసాలు, పొంగలి కార్యక్రమాలు, గాలిపటాల సందడి, మ్యూజికల్ చైర్, లెమన్ అండ్ స్పూన్, పెయింటింగ్ పోటీల నిర్వహణతో సంక్రాంతి సంబరాలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమాలతో పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో సందడి వాతావరణం నెలకొంది. సంప్రదాయ బద్దంగా కార్యక్రమాలు నిర్వహించటంతో పోలీసులలో ఆనందం వెల్లివిరిసింది. తెలుగువారి సంప్రదాయం, సంస్కృతి, మహిళా మూర్తుల గొప్పతనాన్ని ప్రతిబింబించేలా పోలీస్ సిబ్బంది, వారి కుటుంబ సభ్యులు రంగవాళ్లను తీర్చిదిద్దారు. వాటిని తిలకించిన అతిథులు హర్షం వ్యక్తం చేశారు. ముగ్గులు వేసిన ప్రతి ఒక్కరిని ప్రత్యేకంగా అభినందించారు. అతిథులు హాజరైన వారు న్యాయ నిర్ణిత వ్యవహరించి ముగ్గుల ప్రాముఖ్యత, వాటిలోని దాగి ఉన్న అంతర్గత భావం, సందేశం ఆధారంగా విజేతలను ప్రకటించారు. ఈ ముగ్గుల పోటీలో వంద మందికి పైగా పోలీస్ కుటుంబ సభ్యులు మరియు పోలీసులు చాలా ఉత్సాహంగా పాల్గొన్నారు. సంక్రాంతి పండుగ విశిష్టత, తెలుగు సంప్రదాయం ప్రతిబింబించేలా సుందరమైన, కళాత్మకమైన రంగవల్లులు వేశారని, వారిలో అద్భుతమైన కళాత్మకత, సృజనాత్మకత ఉన్నాయని తమ అభిప్రాయాలు వ్యక్తం చేశారు. ప్రజల భద్రతే ప్రధాన లక్ష్యంగా రాత్రింబవళ్ళు శ్రమించే పోలీస్ సిబ్బందికి మానసిక ఉల్లాసం, ఆరోగ్యం కూడా ఎంతో ముఖ్యమన్నారు. విధి నిర్వహణలో ఒత్తిడికి లోనయ్యే పోలీస్ సిబ్బందికి ఇలాంటి వేడుకలు మనస్సుకు విశ్రాంతిని కలిగిస్తాయనన్నారు. (తరువాయి 4లో...)

**(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, ఒంగోలు, జనవరి 9)**

నోరు లేని వారితో కన్నీరు పెట్టిస్తే ఊరుకోనని జిల్లా కలెక్టర్ పి రాజాబాబు అధికారులకు స్పష్టం చేశారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకే రెవెన్యూ వ్యవస్థలో ప్రభుత్వం సంస్కరణలు తీసుకు వస్తున్నదని జిల్లా కలెక్టర్ పి రాజాబాబు చెప్పారు. క్షేత్రస్థాయి సేవల్లోనూ ఈ దిశగా స్పష్టమైన మార్పు కనిపించాలని ఆయన స్పష్టం చేశారు. శుక్రవారం ఒంగోలులోని కలెక్టరేట్లో నిర్వహించిన ప్రకాశం, మార్కాపురం జిల్లాల రెవెన్యూ అధికారుల కాన్ఫరెన్స్‌లో ఆయన పాల్గొని రెవెన్యూ, రిజిస్ట్రేషన్ల సంబంధిత అంశాలపై జాయింట్ కలెక్టర్ ఆర్ గోపాలకృష్ణతో కలిసి అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మీ అధికారాలను సక్రమంగా వినియోగించాలన్నారు. ప్రజలకు మెరుగైన సేవల కోసమే రెవెన్యూ అధికారులను ప్రభుత్వం కింది స్థాయికి బదలాయించిందని తెలిపారు. ప్రతి మండలం పైనా నిశిత పరిశీలన జరుగుతుందన్నారు. పద్ధతి, పనితీరు మారకపోతే కఠిన చర్యలు తప్పవని కలెక్టర్ రాజాబాబు హెచ్చరించారు. జాయింట్ కలెక్టర్ వద్ద ఉన్న అధికారాలను డిఆర్‌ఓలకు, డివిజన్ లెవెల్ ఆఫీసర్ల వద్ద ఉన్న అధికారాలను తహసిల్దార్లకు ప్రభుత్వం బదలాయించిందన్నారు. ప్రజా ప్రయోజన కోసం ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయ ఫలాలు క్షేత్రస్థాయిలో ప్రస్ఫుటంగా, నిష్పక్షపాతంగా కనిపించాలన్నారు. భూముల మ్యుటేషన్, ఆన్ లైన్, సర్వే వంటి విషయాల్లో ప్రతి మండల పనితీరును ఇక పై క్షుణ్ణంగా సమీక్షిస్తానని కలెక్టర్ తెలిపారు. ప్రజా సమస్యలను పరిష్కరించడంతో పాటు ప్రభుత్వ భూములను కాపాడే బాధ్యత రెవెన్యూ అధికారులపై ఉందన్నారు. సమస్యల పరిష్కారానికి రెవెన్యూ క్లినిక్లను సమర్థంగా వినియోగించుకోవాలని కలెక్టర్ సూచించారు. ఇకపై ప్రతినెలా రెవెన్యూ కాన్ఫరెన్స్ నిర్వహిస్తానని తెలిపారు. ఫైళ్ళు అన్నీ ఆన్లైన్ లోనే తనకు పంపించాలన్నారు. తహసిల్దార్లు అందరూ టూర్ డైరీ రిపోర్టులు తనకు పంపించాలని కలెక్టర్ ఆదేశించారు. విస్తృతంగా ప్రజల్లో ఉండి సమస్యల పరిష్కారంపై దృష్టి సారించాలని వారికి దిశానిర్దేశం చేశారు. మండల స్థాయి అధికారుల పనితీరును డివిజన్ స్థాయిలో ఆర్డీవోలు, సబ్ కలెక్టర్ నిరంతరం గమనిస్తూ ఉండాలని కలెక్టర్ చెప్పారు. 22(ఏ) భూముల జాబితాలో

# నోరు లేని వారితో కన్నీరు పెట్టిస్తే ఊరుకోను మీ అధికారాలను సక్రమంగా వినియోగించండి

చేర్పులు, తొలగింపుల కోసం ప్రభుత్వం నిర్దేశించిన నియమాలను కచ్చితంగా పాటించాలన్నారు. సబ్ డివిజన్ చేయటం, రిజిస్ట్రేషన్ల ప్రక్రియలో పాటించాల్సిన ప్రక్రియపైనా ఈ కార్యక్రమంలో అధికారులకు అవగాహన కల్పించారు. ఈ నెల 11వ తేదీలోపు పట్టాదారు పాస్ పుస్తకాలన్నీ పూర్తిస్థాయిలో పంపిణీ చేయాలని అధికారులకు కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ కాన్ఫరెన్స్‌లో డిఆర్‌ఓ బి చినఓబులేసు, కందుకూరు సబ్ కలెక్టర్ హిమవంశీ, ఒంగోలు, అద్దంకి ఆర్డిఓ లక్ష్మీ ప్రసన్న, కనిగిరి ఆర్డీవో కేశవర్ధన్ రెడ్డి, మార్కాపురం ఇన్చార్జి సబ్ కలెక్టర్ శివరామిరెడ్డి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు, జిల్లా రిజిస్ట్రార్ బాలాంజనేయులు, సర్వే శాఖ సహాయ సంచాలకులు గౌస్ బాషా, దేవదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ పానకాలరావు, (తరువాయి 4లో...)

**ప్రజలకు మెరుగైన సేవల కోసమే రెవెన్యూ అధికారులను ప్రభుత్వం కింది స్థాయికి బదలాయించింది**

**ప్రతి మండలం పైనా నిశిత పరిశీలన**

**పద్ధతి, పనితీరు మారకపోతే కఠిన చర్యలు తప్పవు**

**ప్రకాశం, మార్కాపురం జిల్లాల రెవెన్యూ అధికారుల సమీక్షలో జిల్లా కలెక్టర్ పి రాజాబాబు హెచ్చరిక**




# జగన్ అరాచక పాలనకు చెక్

**రైతులకు రాజముద్రతో న్యాయం**

**పబ్లిసిటీకి ప్రజాధనం దుర్వినియోగం చేసిన వైసీపీ**

**ఇచ్చిన మాట ప్రకారం రాజముద్రతో పాస్ పుస్తకాలు**

**కూటమి ప్రభుత్వంలో పారదర్శక భూ పాలన**

**రైతుల సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం కృషి**

**పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు**



**(షణ్ముఖ వెలుగు, యద్దనపూడి, జనవరి 9)**

జగన్ హయాంలో సాగిన అరాచక, రాక్షస పాలనకు ప్రజలు స్పష్టమైన తీర్పు ఇచ్చారని, రైతుల ఆస్తుల హక్కులను సైతం తనవేనన్నట్టు జగన్ వ్యవహరించారని పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు తీవ్ర స్థాయిలో విమర్శించారు. యద్దనపూడి తాసిల్దార్ కార్యాలయంలో నిర్వహించిన పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు.రైతుల హక్కుల పరిరక్షణే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ప్రజాపాలనను ముందుకు తీసుకెళ్తోందని ఎమ్మెల్యే ఏలూరి స్పష్టం చేశారు. పాస్ పుస్తకాలపై కూడా తన ఫోటోలు వేయించుకొని కోట్లాది రూపాయల ప్రజాధనాన్ని వైసీపీ ప్రభుత్వం దుర్వినియోగం చేసిందని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రైతుల హక్కుల పరిరక్షణకు ప్రాధాన్యం ఇస్తూ ప్రభుత్వ రాజముద్రతో కూడిన కొత్త పట్టాదారు పాస్ పుస్తకాలను పంపిణీ చేస్తున్నామని ఎమ్మెల్యే ఏలూరి స్పష్టం చేశారు.

**రాజముద్రతో పాస్ పుస్తకాలు – అక్రమాలకు చెక్ :** వైసీపీ హయాంలో భూ రికార్డులు చిందరవందరయ్యాయని, ఇష్టానుసారంగా రీసర్వేలు చేసి రైతులను తీవ్ర ఇబ్బందులకు గురి చేశారని ఎమ్మెల్యే ఏలూరి ఆరోపించారు. పేదల భూములను కబ్జా చేసే స్థాయికి వైసీపీ పాలన దిగజారిందన్నారు. ఈ పరిస్థితులకు ముగింపు పలుకుతూ, కూటమి ప్రభుత్వం (తరువాయి 4లో...)

## కరేడు భూసేకరణ వ్యతిరేక ఉద్యమంలో కోర్టుకు హాజరైన జీవీబీ కుమార్




(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, జనవరి 9)

కరేడు రామకృష్ణాపురం, ఉప్పరపాలెం ఎస్టి, ఎస్సీ కాలనీలలో నిత్యం తిరుగుతూ ప్రభుత్వానికి వ్యతిరేకంగా గ్రామస్థులను రెచ్చగొడుతూ గిరిజనుల మధ్య చిచ్చుపెట్టి విద్వేషాలను, వైషమ్యాలను పెంచి గొడవలు పెడుతూ ఇండోసోల్ కంపెనీవారికి భూములు ఇవ్వకుండా అడ్డుపడుతున్నారని, ఆయా కాలనీలను ఖాళీ చేయకుండా రెచ్చగొట్టే ఉపన్యాసాలు చేస్తున్నారని టిడిపి నాయకులు సిపిఎం ఉలవపాడు ప్రాంతీయ కమిటీ కార్యదర్శి జివిబి కుమార్ పై అప్పటి ఎస్ఐ అంకమ్మరావు కేసు నమోదు చేశారు. సదరు కేసు విషయంలో శుక్రవారం కోర్టు వాయిదా నిమిత్తం కందుకూరు అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టుకు హాజరయ్యారు.

## 10న జరిగే యుటిఎఫ్ రాష్ట్ర 51వ కౌన్సిల్ సమావేశాలు జయప్రదం చేయండి



(షణ్ముఖ వెలుగు, పొదిలి, జనవరి 9)

ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర 51వ రాష్ట్ర కౌన్సిల్ సమావేశాలు ఈ నెల 10 11 వ తేదీల్లో గుంటూరు ఏసీ కాలేజ్ నందు జరుగును. జిల్లాలోని ప్రతి మండలంలోని మండల బాధ్యులు, యుటిఎఫ్ కార్యకర్తలు మరియు అభిమానులు మహిళా ఉపాధ్యాయులు కనీసం మండలం నుండి 20 మంది తగ్గకుండా గుంటూరు 51వ కౌన్సిల్ బహిరంగ సభకు హాజరై జయప్రదం చేయాలని జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కిలారి వెంకటేశ్వర్లు, షేక్ అబ్దుల్ హై శుక్రవారం ఓ సంయుక్త ప్రకటనలో తెలిపారు. ఈ రాష్ట్ర కౌన్సిల్ సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ విద్యా రంగాన్ని కాపాడుకొనుటకు ఉపాధ్యాయులు చేయవలసిన కృషిని, అదే విధంగా ఉపాధ్యాయుల సంక్షేమానికి చేయవలసిన కర్తవ్యాలు, ఉద్యోగులు, ఉపాధ్యాయులకు రావలసిన ఆర్థిక బకాయిలను, 11వ పిఆర్సి బకాయిలు, సిపిఎస్ 90% బకాయిలు, ఎన్కాష్మెంట్ బకాయిలు సుమారు రూ.30 వేల కోట్ల ఆర్థిక అంశాల మీద ఒక స్పష్టమైన రూట్ మ్యాప్ ప్రకటించాలని ప్రభుత్వానికి ఒక తీర్మానాన్ని ఈ కౌన్సిల్లో ఆమోదిస్తారన్నారు. 12వ పిఆర్సి కమిషన్ వెయ్యాలని, 30% మధ్యంతర భృతి ప్రకటించాలని మరొక తీర్మానాన్ని ఈ కౌన్సిల్ సమావేశాల్లో ప్రవేశపెట్టనున్నారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ విద్యారంగా ఉన్నత అధికారులు తీసుకువస్తున్న అసంబద్ధమైన విద్యరంగ స్కీముల పై చర్చ కూడా ఈ కౌన్సిల్లో చర్చించబడుతుందన్నారు. 100/75 రోజుల ఎఫ్ఎల్ఎం ప్రోగ్రాం గురించి చర్చించబడుతుందన్నారు. అంతర్జాతీయ, జాతీయ, రాష్ట్రస్థాయిలో రాజకీయ సామాజిక అంశాల మీద కూడా చర్చ నిర్వహించబడుతుందన్నారు. భవిష్యత్తు కార్యాచరణ కూడా ఈ కౌన్సిల్ సమావేశాల్లో ప్రకటిస్తారని, రెండవ రోజు నూతన కౌన్సిల్ ఎన్నిక జరుగుతుందని తెలియజేశారు.

## చీమకుర్తి గ్రానైట్ వర్కర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో 2026 నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ



(షణ్ముఖ వెలుగు, చీమకుర్తి, జనవరి 9)

చీమకుర్తి గ్రానైట్ వర్కర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో 2026 నూతన సంవత్సర క్యాలెండర్ మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ గోపురపు చంద్ర రాజ్యలక్ష్మి, మున్సిపల్ కమిషనర్ వై రామకృష్ణయ్య ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు కాలం సుబ్బారావు, జిల్లా నాయకులు పల్లాపల్లి ఆంజనేయులు, తెలుగుదేశంపార్టీ నాయకులు, మున్సిపల్ కౌన్సిలర్లు సోమ శేషాద్రి, గొల్లపూడి కోటేశ్వరావు, పి బాబురావు, భీమన వెంకటరావు, పాటిబండ్ల గంగయ్య, ఏ రాంబ్రహ్మాం, గ్రానైట్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు ఆంజనేయరెడ్డి, జి అప్పలనాయుడు, పుల్లయ్య కనకరాజు, సిహెచ్ కొండయ్య, డి సురేష్, తదితరులు పాల్గొన్నారు.

# వాకా చేరిక పార్టీకి కొండంత బలం



టీడీపీలో చేరే అవకాశం ఉందని, అందుకు తగిన ఏర్పాట్లు కూడా చేస్తున్నామన్నారు. వైసీపీలో చాలా మంది పార్టీలోకి వచ్చేందుకు అడుగులు వేస్తున్నారని, వారిలో మంచి వారిని పార్టీలోకి ఆహ్వానిస్తామన్నారు. రాబోయే రోజుల్లో తమ పార్టీ గెలుపుకు వారు కృషి



చేస్తామని తెలిపారన్నారు. ఈ కార్యక్రమంలో పొదిలి మండల, పట్టణ పార్టీ అధ్యక్షులు దోర్నాల అంజిరెడ్డి, ముల్లా ఖుద్దూస్, మెడికల్ కౌన్సిల్ మెంబర్ డాక్టర్ స్వర్ణ గీత, మార్కాపురం, పొదిలి ఏఎంసి ఛైర్మన్లు మాలపాటి వెంకటరెడ్డి, డాక్టర్ సయ్యద్



ఇమాంసా, మాదాలవారిపాలెం సొసైటీ ప్రెసిడెంట్ యర్రంరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, జిల్లా ముస్లిం మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ రసూల్ మహమ్మద్, వేంపాటి పోలిరెడ్డి, వాకా సుబ్బారెడ్డి, ఓంకార్, కొనకనమిట్ల మండల పార్టీ మాజీ అధ్యక్షులు తాతిరెడ్డి



వెంకటేశ్వరరెడ్డి, పొదిలి మండల పార్టీ మాజీ అధ్యక్షులు మీగడ ఓబుల్‌రెడ్డి, మాజీ వార్డు మెంబర్ మీగడ ఈశ్వర్‌రెడ్డి, జ్యోతి మల్లిఖార్జున, మర్రిపూడి నాయకులు యర్రమోతు శ్రీనివాసులు, ఇతర నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## అంబరాన్ని అంటిన సంక్రాంతి సంబరాలు




ఇలాంటి కార్యక్రమాలతో మరింత ఉత్సాహంతో సమర్థగా విధులు నిర్వర్తించగలరన్నారు. సంక్రాంతి పండుగ అనగానే ముగ్గుల పోటీలు, గొబ్బెమ్మలు, పిండివంటలు, తెలుగు సంప్రదాయాలు గుర్తుకువస్తాయని, అందరూ సంస్కృతీ సంప్రదాయాలను కాపాడుకోవాలన్నారు. ముందుగా జిల్లా పోలీస్ శాఖలో పనిచేస్తున్న సిబ్బందికి, వారి కుటుంబసభ్యులకు మరియు ప్రజలకు ముందుగా సంక్రాతి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం చక్కగా ముగ్గులు వేసి ప్రతిభ కనబరిచిన ఐదుగురి విజేతలకు జిల్లా కలెక్టర్ సతీమణి, ఎస్పీ సతీమణి చేతుల మీదగా బహుమతులను అందజేశారు. ముగ్గుల పోటిలో మొదటి బహుమతి సిహెచ్ కళ్యాణి, ద్వితీయ బహుమతి బి సాహిత్య, తృతీయ బహుమతి బి నాగలక్ష్మి, నాల్గవ











బహుమతి టి నాగవేణి, 5వ బహుమతి ఎస్కె షన్ను లు అందుకున్నారు. అదే విధంగా పోలీస్ సిబ్బంది, వారి కుటుంబ సభ్యులకు, పిల్లలకు మ్యూజికల్ చైర్, లెమన్ అండ్ స్పూన్, పెయింటింగ్ పోటీలలో విజేతలగా నిలిచినా వారికి నిర్వహించగా బహుమతులను ప్రధానం చేయటం జరిగింది. ఈ ముగ్గుల పోటీలను విజయవంతంగా నిర్వహించడంలో కృషి చేసిన పోలీస్ అధికారులను, సిబ్బందిని ఎస్పీ సతీమణి, ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎఆర్ డీఎస్పీ కె శ్రీనివాసరావు, ఆర్ఐ రమణరెడ్డి, ఎస్ఐలు, ఏఆర్ ఎస్ఐలు, సిబ్బంది, పోలీస్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.









## కనిగిరి వైసీపీ నేతల పై సస్పెన్షన్ వేటు?

పార్టీ సస్పెండ్ చేయడం ఖాయమని వైసీపీలో జోరుగా చర్చ నడుస్తోంది.

**పీడీసిసి బ్యాంకు మాజీ ఛైర్మన్ పై జగన్‌కు ఫిర్యాదు**

పీడీసిసి బ్యాంకు మాజీ ఛైర్మన్ వై ఎం ప్రసాద్‌రెడ్డి కి జనబలం లేని నాయకుడు అని, అతని వల్ల వైసీపీ తీవ్రంగా నష్టపోతుందని వెలిగండ్ల వైసీపీ నాయకులు పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్‌రెడ్డికి ఫిర్యాదు చేశారు. వెలిగండ్ల ఎంపిపి రామణ లక్ష్మీ తిరుపతిరెడ్డి, ఉపాధ్యక్షురాలు భారతిలు ఇటీవల వైసీపీ ని వీడి టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. అయితే ఎంపిటిసిలమంతా వైసీపీలోనే కొనసాగుతున్నామని జగన్‌కు చెప్పేందుకు ఇటీవల వెళ్ళారు. ఆ క్రమంలో జనబలం లేని వైఎం ప్రసాద్‌రెడ్డి వలన కనిగిరిలో పార్టీ చులకన అవుతుందని దద్దాల వర్గం జగన్ దృష్టికి తీసుకెళ్ళింది. పార్టీలో వర్గాలను పెంచి పోషిస్తూ పార్టీ ప్రజల్లో చులకన అయ్యేలా ప్రసాద్‌రెడ్డి పని చేస్తున్నారని జిల్లా జడ్పీటిసిల సంఘం అధ్యక్షుడు గుంటక తిరుపతిరెడ్డి వర్గీయులు జగన్‌కు గట్టిగా చెప్పినట్లు సమాచారం. కనిగిరిలో పార్టీ పరిస్థితి, పార్టీకి వెన్నుపోటు పొడుస్తున్న నాయకులు, పార్టీలో నాయకులు వర్గాలుగా అయ్యేందుకు ప్రయత్నిస్తున్న నాయకుల పట్ల పార్టీ అధినేత జగ్ తీవ్ర అసహనం వ్యక్తం చేసినట్లు సమాచారం.

## నోరు లేని వారితో కన్నీరు పెట్టిస్తే ఊరుకోను మీ అధికారాలను సక్రమంగా వినియోగించండి



సబ్ రిజిస్ట్రారులు, తహసిల్దార్లు, డిప్యూటీ తహసిల్దారులు, మండల సర్వేయర్లు, దేవదాయ శాఖ ఈవోలు పాల్గొన్నారు. అనంతరం మార్కాపురం జిల్లాకు ఇన్చార్జిలుగా ఉన్న కలెక్టర్, జాయింట్ కలెక్టర్, డిఆర్ఓ లతోపాటు అద్దంకి ఇంచార్జ ఆర్డిఓ లక్ష్మీ ప్రసన్న, కందుకూరు ఇంచార్జ సబ్ కలెక్టర్ నాగిరెడ్డి, మార్కాపురం ఇన్చార్జి సబ్ కలెక్టర్ శివరామిరెడ్డి, కనిగిరి ఆర్డీవో కేశవర్ధన్‌రెడ్డిలను ఈ సందర్భంగా ఏపీ రెవిన్యూ సర్వీసుల అసోసియేషన్ ప్రతినిధులు సత్కరించారు.

## జగన్ అరాచక పాలనకు చెక్



ఇస్తున్న పాస్ పుస్తకాలపై కేవలం ప్రభుత్వ రాజముద్ర మాత్రమే ఉండేలా చర్యలు తీసుకున్నామని తెలిపారు. భూ వివరాలను సులభంగా తెలుసుకునేందుకు క్యూ ఆర్ కోడ్ ను ఏర్పాటు చేసి, రికార్డుల తారుమారుకు ఆస్కారం లేకుండా చేశామన్నారు.

**రైతుల సంక్షేమమే లక్ష్యం**

**రైతుల ఆర్థిక భద్రత కోసం :** అన్నదాత సుఖీభవ పథకం కింద ఏడాదికి రూ.20 వేల ఆర్థిక సాయం అందిస్తున్నామని, అలాగే వ్యవసాయ పనిముట్లు, యంత్రాలు, యంత్ర పరికరాలకు సబ్సిడీలు అందిస్తున్నామని ఎమ్మెల్యే తెలిపారు. రెవిన్యూ సమస్యల పరిష్కారానికి ప్రత్యేకంగా రెవిన్యూ క్లినిక్‌లు నిర్వహిస్తూ రైతుల సమస్యలను వేగంగా పరిష్కరిస్తున్నామన్నారు.

**ప్రజల నుంచి అర్జీలు – అధికారులతో సమీక్ష :** ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఏలూరి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. అనంతరం రెవిన్యూ, ఇతర శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించి, భూ సమస్యలు, రైతుల అర్జీలపై తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

**చంద్రబాబు నాయకత్వంలో ప్రజాపాలన :** సీఎం నారా చంద్రబాబు నాయుడు రైతుల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్నారని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఇచ్చిన మాట ప్రకారం రైతులకు రాజముద్రతో పాస్ పుస్తకాలు పంపిణీ చేస్తూ, భూ అక్రమాలకు పూర్తిస్థాయిలో చెక్ పెడుతున్నామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ గుంజి వెంకట్రావు, తాసిల్దార్ రవి కుమార్, డిప్యూటీ తాసిల్దార్ విష్ణు, సర్పంచ్ రేణుకా బాలకోటయ్య, జెడ్పీటీసీ లక్ష్మీనారాయణమ్మ,నాయకులు నల్లపునేని రంగయ్య, రావిపాటి సీతయ్య, కనపర్తి నాగేశ్వరరావు, తారక రామారావు, తదితరులు పాల్గొన్నారు.

## అత్యవసర సేవా వాహనాన్ని ప్రారంభించిన కలెక్టర్ పి రాజాబాబు

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 9)




ఆపదలో ఉన్న మహిళలను, బాలికలను ప్రెస్ రెస్క్యూ చేయుటకు, సురక్షితమైన ప్రాంతాలకు తరలించుటకు మహిళాభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ మిషన్ శక్తి పథకం ద్వారా నిర్వహించబడుతున్న సఖి వన్ స్టాప్ సెంటర్ వారికి కేటాయించిన అత్యవసర సేవల వాహనాన్ని జిల్లా కలెక్టర్ పి రాజా బాబు శుక్రవారం కలెక్టర్ కార్యాలయం ఆవరణలో రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ వాహనం ద్వారా అత్యవసర విపత్కర పరిస్థితుల్లో ఉన్న మహిళలు, బాలికలను రక్షించి సురక్షిత ప్రాంతాలకు తరలించే వెసులుబాటు ఉంది అని, ఇబ్బందుల్లో ఉన్న మహిళలు లేదా ఇబ్బందుల్లో ఉన్న పిల్లలు టోల్ ఫ్రీ నెంబర్ 181 లేదా 1098 కు కాల్ చేసి తక్షణ సేవలను పొందవచ్చన్నారు. సఖి వన్ స్టాప్ సెంటర్లు 24 గంటలు అందుబాటులో ఉండి తాత్కాలిక ఆశ్రయం, తక్షణ వైద్య సహాయం, పోలీస్ సహాయం, న్యాయ సహాయం, కౌన్సిలింగ్, తదితర సేవలను అందజేస్తాయన్నారు. కావున అవసరమైన మహిళలు ఈ సేవలను వినియోగించుకోవాలన్నారు. మహిళలు, పిల్లల యొక్క సమస్యల గురించి వాటి పరిష్కార మార్గాల గురించి జనంలో ఓఎస్సీ, డీసీపీయుల ద్వారా విస్తృత అవగాహన కల్పించాలని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఎస్ సువర్ణ, సఖి వన్ స్టాప్ సెంటర్ అడ్మినిస్ట్రేటర్ జ్యోతి, సుప్రియ, డిసిపిఓ పి దినేష్ కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

# అందరి సహకారంతో రోల్ మోడల్‌గా అద్దంకి నియోజకవర్గం





(షణ్ముఖ వెలుగు, అద్దంకి, జనవరి 9)

సీఎం చంద్రబాబు నాయుడుతో పాటు రాష్ట్ర మంత్రులందరి సహకారంతో అద్దంకి నియోజకవర్గాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేస్తున్నామని ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ స్పష్టం చేశారు. ప్రకాశం జిల్లా అద్దంకి నియోజకవర్గంలోని బల్లికురవ మండలంలో సహచర మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డితో కలిసి మంత్రి గొట్టిపాటి శుక్రవారం పర్యటించారు. సుమారు రూ.17 కోట్ల విలులైన పలు అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించి ప్రారంభోత్సవాలను, శంకుస్థాపనలు ఇరువురు మంత్రులు చేశారు. ముందుగా రూ.4 కోట్లతో నిర్మించనున్న సంతమాగులూరు - అద్దంకి రోడ్డుకు మంత్రులు భూమి పూజ చేశారు. అనంతరం రూ.2 కోట్లతో ఏబీసీ కాలువపై నిర్మించిన హై లెవల్ కెనాల్ ను మంత్రులు ప్రారంభించారు. రూ.50 లక్షలతో నిర్మించిన గుంటుపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కూడా ప్రజలకు అంకితం చేశారు. ఆ తరువాత రూ.1.64 కోట్లతో నిర్మించిన కస్తూర్బా బాలికల వసతి గృహాలను ఇరువురు మంత్రులు ప్రారంభించారు. కొత్తపాలెం గ్రామంలో రూ.20 లక్షలతో నిర్మించిన అంతర్గత సీసీ రోడ్లను ప్రారంభించారు. రూ. 8.80 కోట్లతో నిర్మించబోయే పెదజాగర్లమూడి - పూరిమెట్ల రోడ్డుకు కూడా మంత్రులు శంకుస్థాపన చేశారు.

**అద్దంకిలో విద్యార్థులకు 6,500 సైకిళ్ల పంపిణీ...**

బల్లికురవ జిల్లా పరిషత్ పాఠశాలలో 248 మంది విద్యార్థినీ, విద్యార్థులకు మంత్రి గొట్టిపాటి, బీసీ జనార్ధన్ రెడ్డిలు ఉచితంగా

**ఒక్క రోజులోనే రూ.17 కోట్లలతో శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు**
**బల్లికురవలో జెడ్పీ విద్యార్థులకు 248 సైకిళ్ల పంపిణీ**
**అద్దంకి పర్యటనలో మంత్రులు గొట్టిపాటి, బీసీ జనార్ధన్‌రెడ్డి**





సైకిళ్లను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి గొట్టిపాటి మాట్లాడుతూ ఇప్పటి వరకు అద్దంకి నియోజకవర్గంలో సుమారు 6,500 మంది విద్యార్థినీ, విద్యార్థులకు దాతల సహాయంతో, సీఎస్ఆర్ నిధుల ద్వారా సైకిళ్లను ఉచితంగా అందజేసినట్లు వెల్లడించారు. రవాణా సౌలభ్యం లేకపోవడం వలన ఎవరూ పాఠశాలలకు దూరం కాకూడదనే ఏకైక ఉద్దేశంతోనే విద్యార్థులకు సైకిళ్లను ఉచితంగా అందిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. బల్లికురవలో శుక్రవారం ఇచ్చిన సైకిళ్లను తన వంతు సహాయంగా తన సొంత కంపెనీ నిధుల నుంచి సమకూర్చినట్లు ఆయన తెలిపారు. గతంలో విద్యా సంవత్సరం సగం పూర్తియిన తరువాత మాత్రమే విద్యార్థులకు పుస్తకాలు అందేవని గుర్తు చేశారు. సీఎం చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత విద్యా సంవత్సరం ప్రారంభానికి ముందే పుస్తకాలతో పాటు రెండు జతల బట్టలు, షూ, బెల్ట్ అందించామన్నారు. మంత్రి లోకేష్ ప్రవేశ పెట్టిన సంస్కరణలతో ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరత లేకుండా 16,300 టీచర్ పోస్టులను భర్తీ చేశామని ఆయన తెలిపారు.

**మంత్రులందరి అండదండలు....**

అందరి మంత్రుల అండదండలతో కోట్లాది రూపాయిల అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల నిర్వహణ ద్వారా అద్దంకి నియోజకవర్గాన్ని రోల్ మోడల్‌గా అభివృద్ధి చేస్తున్నామని మంత్రి గొట్టిపాటి స్పష్టం చేశారు. అద్దంకి నియోజకవర్గ రహదారుల అభివృద్ధికి మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి రూ.40 కోట్లు ఇచ్చినట్లు తెలిపారు. అర్బన్ పరిధిలోని రోడ్ల కోసం మంత్రి నారాయణ నిధులు మంజూరు చేశారన్నారు. అదే విధంగా మంత్రి సత్యకుమార్ యాదవ్ 11 సబ్ హెల్త్ సెంటర్ల నిర్మాణానికి రూ.10 కోట్లు నిధులు ఇచ్చారని చెప్పారు. ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా అద్దంకి పరిధిలోని సుమారు 2000 మంది బాధితులు లబ్ధి పొందారని చెప్పారు. అద్దంకి నియోజవర్గ అభివృద్ధికి పూర్తి సహాయ, సహకారాలు అందిస్తున్న సీఎం చంద్రబాబుతో పాటు సహచర మంత్రులందరికీ ఈ సందర్భంగా మంత్రి గొట్టిపాటి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

**కిషోర్ గ్రానైట్స్ ఎండి హర్షవర్ధన్‌ను అభినందించిన మంత్రి జనార్ధన్ రెడ్డి**

బల్లికురవ జెడ్పీ పాఠశాలలో విద్యార్థులకు ఉచితంగా సైకిళ్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొనడం ఆనందంగా ఉందని మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి తెలిపారు. పాఠశాలలు, కళాశాలలకు వెళ్లే విద్యార్థులకు సైకిళ్లు అందించడం ద్వారా వారి విద్యాభ్యాసానికి తోడ్పాటు లభించడమే కాకుండా ఆరోగ్యానికి కూడా మేలు జరుగుతుందని అన్నారు. కార్పొరేట్ సామాజిక బాధ్యతను గుర్తించి 248 సైకిళ్లను పంపిణీ చేయడానికి ముందుకొచ్చిన కిషోర్ గ్రానైట్స్ ఎండి హర్షవర్ధన్‌ను మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి ప్రత్యేకంగా అభినందించారు. కూటమి ప్రభుత్వంలో విద్యారంగానికి ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తూ లోకేష్ విశేష శ్రద్ధ చూపుతున్నారని, ప్రతి స్కూలును అభివృద్ధి చేసి ప్రతి విద్యార్థిని గ్లోబల్ స్టూడెంట్‌గా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. గతంలో వైసీపీ నాడు, నేడు కార్యక్రమం పేరుతో ప్రారంభించి మధ్యలో వదిలేసిన పనులను నేడు కూటమి ప్రభుత్వం పూర్తి చేస్తోందని, విద్యార్థులకు నాణ్యమైన స్కూలు కిట్లు అందించడమే ఇందుకు నిదర్శనమని పేర్కొన్నారు. యువతకు 20 లక్షల ఉద్యోగాలు కల్పించాలనే దృఢ సంకల్పంతో లోకేష్ పని చేస్తున్నారని, దేశ విదేశాల నుంచి పెట్టుబడులు తీసుకురావడానికి ఆయన చేస్తున్న కృషి ఫలితాలు ఇస్తుందని అన్నారు. నేటితరం విద్యార్థులు మొబైల్‌కు దూరంగా ఉండి కష్టపడి చదువుకుంటే తప్పకుండా ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారని మంత్రి విశ్వాసం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులతో పాటు కూటమి నేతలు, ప్రజలు పాల్గొన్నారు.

## విద్యాశాఖాధికారిని కలిసిన యుటిఎఫ్ కనిగిరి నూతన కమిటీ



(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, జనవరి 9)

కనిగిరి మండల యుటిఎఫ్ నూతన కమిటీ మండల విద్యాశాఖాధికారులు డివి సుబ్బారావు, యు నారాయణరెడ్డి లను మర్యాదపూర్వకంగా కలిసి మండలంలోని ఉపాధ్యాయుల సమస్యలను వారికి విన్నవించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కనిగిరి మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎం కోటయ్య, పట్నం నరసింహం మాట్లాడుతూ కార్యాలయము యొక్క పని బయట వ్యక్తులకు కాకుండా కార్యాలయములోనే జరిగేటట్లు చూడాలని, సర్వీస్ రిజిస్టర్ లో నమోదు లు కార్యాలయము సిబ్బందితోనే పూర్తి చేయించాలని, ఏకోపాధ్యాయ పాఠశాలల ఉపాధ్యాయులు సెలవు పెట్టిన సందర్భంలో ఉపాధ్యాయులను ఏర్పాటు చేయాలని, వేసవి సెలవులలో పదవ తరగతి పరీక్షల విధులకు మరియు ఎన్నికల విధులకు సంబంధించిన సంపాదిత సెలవులను వారి వారి సర్వేసు రిజిస్టర్లో నమోదు చేయాలని, ఉపాధ్యాయ సంఘాలతో ప్రతి మూడు నెలలకు ఒకసారి సమన్వయ సమావేశాలు ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ మార్కాపురం జిల్లా అధ్యక్షులు షేక్ కాజా రహమతుల్లా, రాష్ట్ర కౌన్సిలర్ ఎం రాము, జిల్లా కార్యదర్శి టి రమణారెడ్డి, సీనియర్ నాయకులు ఎం వెంకటేశ్వర్ రెడ్డి, కే కృష్ణమూర్తి, వి మాలకొండ రెడ్డి, మండల గౌరవ అధ్యక్షులు షేక్ షరీఫ్, కోశాధికారికేవి బాలకృష్ణ, సాహో అధ్యక్షులు కే కృపారావు, జి స్వప్న, ముక్కు తిరుపతిరెడ్డి, మల్లికార్జున్, బి రుశేంద్ర, యు రమణయ్య, మూలే రమణారెడ్డి, పి శ్రీనివాసులు, కే హరికృష్ణరెడ్డి, బి వెంకటస్వామి, టి రాజేష్, ఎస్ తిరుపతి, డి రాము, వి కల్పనా జ్యోతి, షేక్ షాహిద్, ఏం లక్ష్మీనరసమ్మ, ఆర్ కాశయ్య పి తిరుపతయ్య, మురళీధర్‌రావు, తదితరులు పాల్గొన్నారు.

## అరామ్కో సామాజిక బాధ్యత అభినందనీయం

**జిల్లా కలెక్టర్ పి రాజాబాబు**






(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, ఒంగోలు, జనవరి 9)

సామాజిక బాధ్యతతో అరామ్కో కంపెని వారు సిఎస్ఆర్ కింద ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో సోలార్ సిస్టం సదుపాయం, వైద్యం తోట హెల్పింగ్ గార్డెన్ ఏర్పాటుకు ముందుకు రావడం





అభినందనీయమని జిల్లా కలెక్టర్ పి రాజాబాబు అన్నారు. కొత్తపట్నం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో టైడ్ స్వచ్ఛంద సంస్థ సహకారంతో అరామ్కో కంపెనీ వారు తమ సొంత నిధులతో ఏర్పాటు చేసిన సోలార్ సిస్టంను, వైద్యం తోటను శుక్రవారం ఉదయం జిల్లా కలెక్టర్ రాజాబాబు, అరామ్కో కంపెనీ, టైడ్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులతో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మొక్కలను నాటారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, అరామ్కో కంపెనీ వారు సిఎస్ఆర్ కింద జిల్లాలోని 20 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో సోలార్ సిస్టంను ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఈ సోలార్ సిస్టం ఏర్పాటు వలన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో విద్యుత్ అంతరాయం కలగకుండా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు అవకాశం కలుగుతుందన్నారు. ముఖ్యంగా మెడిసిన్ స్టోరేజ్ యూనిట్ కు సోలార్ సిస్టం ను అనుసంధానం చేయడం వలన మందులు పాడుకాకుండా రోగులకు సకాలంలో వైద్య సేవలకు వినియోగించుటకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. వినూత్నంగా వైద్యం తోటను ఏర్పాటు చేయడం సంతోషకరమని, వైద్యానికి, ఆరోగ్యానికి ఉపయోగపడే మొక్కలను ఈ వైద్యం తోటలో నాటడం వలన పరిసర ప్రాంతం మంచి ఆరోగ్యకరమైన వాతావరణం ఏర్పడే అవకాశం కలుగుతుందని, ప్రజలు, ముఖ్యంగా గర్భిణీ స్త్రీలు ఈ ప్రదేశంలో కొంత సేపు ఉంటే మంచిదని సూచించారు. గ్రామీణ ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలను అందించేందుకు ప్రభుత్వం అన్నీ విధాల చర్యలు తీసుకోవడం జరుగుచున్నదని, గ్రామీణ ప్రజలు కూడా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో అందిన్నున్న వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, ప్రజలకు సూచించారు. కేవలం లాభాపేక్ష కాకుండా సమాజానికి తనవంతు సాయం చేయాలన్న మంచి ఉద్దేశ్యం తో మంచి కార్యక్రమాలు చేస్తున్న అరామ్కో కంపెనీ, టైడ్ స్వచ్ఛంద సంస్థ వారిని మరోసారి అభినందిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ వెంకటేశ్వరరావు, అరామ్కో కంపెనీ ప్రతినిధులు సవ్యసాచి, రీతువర్మ, టైడ్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి శ్రీధర్, మండల ప్రజాప్రతినిధులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన బాలుర వసతిగృహం ముఖ ద్వారం ఎదుట పశువుల పాక, దిబ్బలు ఏర్పాటు

**దోమల బెడదతో ఇబ్బంది పడుతున్న విద్యార్థులు**
**చీమకుర్తి మున్సిపల్ కమిషనర్‌ను కలిసి దిబ్బలను తొలగించాలని**
**వినతి పత్రం అందజేసిన ఎస్ఎఫ్ఐ జిల్లా జాయింట్ సెక్రటరీ జి దేవరాజు**





(షణ్ముఖ వెలుగు, చీమకుర్తి, జనవరి 9)

చీమకుర్తి గరికమిట్టలోని గిరిజన బాలుర వసతిగృహం ముఖ ద్వారానికి దగ్గరలో స్థానికంగా ఉంటున్న కొందరు ఎదురుగా పశువుల పాక ను పెట్టి అందులో గేదెలు, మేకలను పెంచుతున్నారు. పశువుల వ్యర్థాలను పక్కనే దిబ్బలుగా ఏర్పాటు చేశారు. అదేవిధంగా హాస్టల్ ప్రహరీ గోడ చుట్టూ పశువ్యర్థాల దిబ్బలతో నిండి ఉన్నాయి. వాటి వలన దోమల బెడద ఎక్కువగా ఉండటంతో హాస్టల్ లో ఉండే విద్యార్థులు విష జ్వరాలతో చాలా ఇబ్బందులు పడుతున్నారు. చీమకుర్తి ఎస్ఎఫ్ఐ బృందం అక్కడి స్థానికులని పలుమార్లు కలిసి పశువుల పాక, దిబ్బలను తీయమని చెప్పిన వారి దగ్గర నుండి ఎలాంటి స్పందన లేకుండా పోయింది. ఎస్ఎఫ్ఐ జిల్లా సెక్రటరీ దేవరాజు చీమకుర్తి మున్సిపల్ కమిషనర్ ను కలసి అక్కడ ఉన్న దిబ్బలను, పశువులపాకలను వీలైనంత త్వరగా తొలగించాలని వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు మరి కొంత మంది విద్యార్థి సంఘాల నాయకులు కూడా ఉన్నారు.

## క్విస్ కళాశాలలో జాతీయ యువజన దినోత్సవం






(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 9)

ఒంగోలులోని క్విస్ ఇంజనీరింగ్ కళాశాలలో స్వామి వివేకానంద జయంతి సందర్భంగా జాతీయ యువజన దినోత్సవం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. క్విస్ కళాశాల పర్సనాలిటీ డెవలప్మెంట్ సెల్, దిశ భారత్, సైన్స్ సిటీ, ఆంధ్రప్రదేశ్ సంస్థలు సంయుక్తంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆర్ఎస్ఎస్ ప్రచారక్ మనోజ్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై వివేకానంద జీవితం, అది యువతకు ఎలాంటి స్ఫూర్తిని ఇస్తుందనే అంశంపై విద్యార్థులకు వివరించారు. యువత దేశ నిర్మాణంలో కీలక పాత్ర పోషించాలని ఆయన ఈసందర్భంగా పిలుపునిచ్చారు. వివేకానంద జీవితం యువతకు ఎంతో స్ఫూర్తినిస్తుందని, ఆయన మార్గంలో నడిస్తే విద్యార్థులు ఎంతో క్రమశిక్షణ కలిగి ఉంటారని ఈ సందర్భంగా క్విస్ కళాశాల అధినేత డాక్టర్ నిడమానూరి సూర్య కల్యాణ్ చక్రవర్తి అన్నారు. విద్యార్థులకు ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం వల్ల వాళ్లలో క్రమశిక్షణ అలవరుతుందని ఎగ్జిక్యూటివ్ వైస్ ఛైర్మన్ డాక్టర్ నిడమానూరి శ్రీ గాయత్రి దేవి తెలియజేశారు. కార్యక్రమాన్ని డీన్ పీజీ అండ్ పీహెచ్ డీ స్టడీస్ డాక్టర్ హిమబిందు, ఎంసీఏ హెచ్ వోడీ డాక్టర్ కొండలరావు, డాక్టర్ విద్యానాథ్ బాబు, డాక్టర్ వాసుబాబు, మోహన్, తదితరులు పాల్గొన్నారు.

## సంక్రాంతి సంబరాలకు మాజీ సీఎం జగన్మోహన్‌రెడ్డికి ఆహ్వానం



(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం, జనవరి 9)

సంక్రాంతి సంబరాలు యర్రగొండపాలెం ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో జరుగుతున్న మన సంక్రాంతి మన యర్రగొండపాలెంలో ఎడ్ల బల ప్రదర్శన పోటీల కార్యక్రమానికి నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరు కావాలని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డిని వైపాలెం ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ ఆహ్వానించి ఆహ్వాన పత్రిక అందజేశారు.

## జలవనరుల ఆక్రమణల పై కఠిన చర్యలు

### కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్



(షణ్ముఖ వెలుగు, బాపట్ల, జనవరి 9)
జిల్లాలోని చెరువులు, కాలువలు, కుంటలు వంటి జలవనరులను ఆక్రమణల నుంచి కాపాడేందుకు కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ ఆదేశించారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ భావన అధ్యక్షతన డిస్ట్రిక్ట్ వాచ్‌డాగ్ కమిటీ, వాటర్ బాడీస్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జలవనరుల పై జరుగుతున్న అక్రమ కబ్జాలు, మట్టి నింపివేతలు, అక్రమ నిర్మాణాలపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. జలవనరుల పరిరక్షణకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## దేవాదాయశాఖ భూములను పరిరక్షించాల్సిన బాధ్యత అధికారులపై ఉంది

### జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్





(షణ్ముఖ వెలుగు, బాపట్ల, జనవరి 9)
దేవదాయశాఖ భూములను పరిరక్షించాల్సిన బాధ్యత అధికారులపై ఉందని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ తెలిపారు. దేవాదాయశాఖ భూముల పరిరక్షణ జిల్లా స్థాయి కమిటీ సమావేశం శుక్రవారం స్థానిక కలెక్టరేట్ లో జరిగింది. దేవాదాయ భూముల దస్త్రాలన్ని పకడ్బందీగా ఉంచాలని కలెక్టర్ ఆదేశించారు. కొన్ని మండలాలలోని దేవాలయాలు, సత్రాలకు సర్వే నెంబర్లు లేనందున ప్రత్యేక ఖాతాలను దాఖలు చేయాలన్నారు. సిసిఎల్ఏ జారీచేసిన నిబంధనలు అనుసరించి ఖాతాలు తెరవాలన్నారు. దేవాదాయ శాఖ భూములు సంరక్షణ బాధ్యత దేవాదాయ, రెవిన్యూ శాఖల అధికారులదేనన్నారు. గ్రామాలలోని కొన్ని భూముల సమస్యలు కోర్టు పరిధిలో ఉన్నాయని వాటిని తక్షణమే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలన్నారు. కోర్టు కేసుల విషయాలపై రెవెన్యూ, దేవాదాయ శాఖల అధికారులు సమన్వయంతో దస్త్రాలు పరిశీలించి పరిష్కారానికి చొరవ చూపాలన్నారు. సమావేశంలో జిల్లా సంయుక్త కలెక్టర్ భావన విశిష్ట, డిఆర్ఓ జి గంగాధర్ గౌడ్, సర్వే ల్యాండ్స్ రికార్డ్స్ ఇంచార్జ్ ఏడి అల్తాఫ్, దేవదాయ శాఖ అధికారి, తదితరులు పాల్గొన్నారు.

## వీఆర్‌వోల పనితీరులో మార్పురావలి

### జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్



(షణ్ముఖ వెలుగు, బాపట్ల, జనవరి 9)
ఐవిఎస్ సర్వేలో 13 మంది వీఆర్‌వోలు కేవలం 50 శాతం పనితీరు చూపటంతో జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ అసహనం వ్యక్తం చేశారు. ప్రజలకు రెవెన్యూ సేవలు సమయానికి నిర్లక్ష్యం లేకుండా మెరుగైన సేవలు అందించాలని వీఆర్‌వోలకు ఆదేశించారు. 13 మంది వీఆర్‌వోలతో సమావేశం నిర్వహించి, పనితీరులో మార్పు రాకపోతే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. సమావేశంలో డిఆర్వో గంగధర్ గౌడ్ కూడా పాల్గొన్నారు.

## యువనేత నారా లోకేష్‌ను కలిసిన ఎమ్మెల్యే ఉగ్ర, కఠారి



(షణ్ముఖ వెలుగు, కనిగిరి, జనవరి 9)
ఉండవల్లి ముఖ్యమంత్రి క్యాంప్ కార్యాలయంలో గురువారం రాష్ట్ర వాప్తంగా ఉన్న అన్ని పార్లమెంట్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శు ల సమావేశం యువ నేత నారా లోకేష్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సమావేశానికి హాజరైన ఒంగోలు పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి, ప్రధాన కార్యదర్శి కొఠారి నాగేశ్వరావు లు అనంతరం యువనేత నారా లోకేష్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నారా లోకేష్ వారికి శుభాకాంక్షలు తెలియజేశారు.

# బానిస కూలీల వ్యవస్థ జిల్లాలో నిర్మూలించడమే అధికారుల లక్ష్యం



### జిల్లా కలెక్టర్ వి వినోద్‌కుమార్

(షణ్ముఖ వెలుగు, బాపట్ల, జనవరి 9)
బానిస కూలీల వ్యవస్థ జిల్లాలో నిర్మూలించడం, వెట్టి చాకిరి నుంచి విముక్తి, పునరావాసం కల్పించడమే అధికారుల లక్ష్యం కావాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ తెలిపారు. బానిస కూలీల వ్యవస్థ నిర్మూలన కమిటీ, జిల్లాస్థాయి బాల కార్మిక నిర్మూలన కమిటీ, జిల్లాస్థాయి టాస్క్ ఫోర్స్ కమిటీ, ఇ-శ్రమ జిల్లా స్థాయి కమిటీల సమావేశం శుక్రవారం స్థానిక కలెక్టరేట్ లో సుదీర్ఘంగా జరిగింది. వెట్టి చాకిరి లేని జిల్లాగా బాపట్లను తీర్చిదిద్దే బాధ్యత అధికారులపై ఉందని కలెక్టర్ చెప్పారు. వెట్టి చాకిరి వ్యవస్థ నిర్మూలన 1976 చట్టం భారత ప్రభుత్వం అమల్లోకి తెచ్చిందన్నారు. బానిసలుగా ఉన్న కూలీలను గుర్తించడం, వారికి విముక్తి కల్పించడం అనంతరం పునరావాసం కల్పించడం అధికారుల విధులలో భాగమన్నారు. చట్టానికి తగినట్టుగా అధికారులు పనిచేయాలన్నారు. చట్టం అమలు తీరును పర్యవేక్షించడం జిల్లా అధికారుల బాధ్యతేనన్నారు. కమిటీలోని అనుబంధ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. ప్రధానంగా వ్యవసాయం, ఇటుక బట్టీలు, నిర్మాణ రంగం, రాతి గనులు, తాపీమేస్త్రి పని, గృహ సేవలు, వస్త్ర పరిశ్రమలలో బానిసలుగా మారిపోతుంటారని, వాణిజ్యపరమైన లైంగిక దోపిడీ రూపంలోనూ కనిపిస్తుందన్నారు. ఇలాంటి ప్రాంతాలలో దాడులు నిర్వహించాలన్నారు. బాధ్యులుంటే వారిని కఠినంగా శిక్షించాలన్నారు. బాల కార్మిక రహిత జిల్లాగా బాపట్లను తీర్చిదిద్దాలని కలెక్టర్ తెలిపారు. గడిచిన రెండు నెలలలో జిల్లాలోని పలు ప్రాంతాలలో దాడులు నిర్వహించగా 13 కేసులు నమోదైనట్లు చెప్పారు. సదరు దుకాణాల యజమానులకు రూ.36వేలు జరిమానా విధించామన్నారు.



ఇలాంటివి పునరావృతమైతే కఠినంగా వ్యవహరించాలన్నారు. డ్రాప్ అవుట్స్ 1,100 ఉండగా ప్రస్తుతం ఆ సంఖ్య 1,400లకు చేరడం ఏమిటని ప్రశ్నించారు. బడి ఈడు పిల్లలంతా పాఠశాలలోనే చదువుకోవాలన్నారు. ఇందుకోసం కచ్చితంగా టాస్క్ ఫోర్స్ కమిటీలోని అధికారులు తనిఖీలు, దాడులు చేయాలన్నారు. అధికారులలో నిర్లిప్తత ఉండరాదన్నారు. పిల్లలు స్వేచ్ఛగా చదువుకునే అవకాశాలు కల్పించడమే అధికారుల బాధ్యతగా వివరించారు. ప్రతి కుటుంబంలోని చిన్నారులు చక్కగా ఎదగడానికి మీ వంతు సహకారం అందించాలన్నారు. సమావేశానికి గైర్హాజరైన కమిటీ లోని వివిధశాఖల అధికారులకు షోకాజ్ నోటీస్‌లు ఇవ్వాలని డిఆర్ఓ ను ఆదేశించారు. అసంఘటితరంగ కార్మికులకు సామాజిక భద్రత, బోర్డ్ ద్వారా ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అందేలా చూడాలని కలెక్టర్ అన్నారు. జిల్లాలో 3.5 లక్షల మందిని ఇ-శ్రమ పోర్టల్ లో చేర్పించాలన్నారు. ప్రస్తుతం 1.85 లక్షల మంది పేర్లు మాత్రమే నమోదు కావడం ఏమిటని ప్రశ్నించారు. నిర్మాణరంగంలోని కార్మికుల నమోదు బాధ్యత ఆర్ అండ్ బి, పంచాయతీరాజ్ అధికారులు, డ్రైవర్లు, క్లీనర్ల నమోదు రవాణా శాఖ బాధ్యతగా వివరించారు. వీధి వ్యాపారులు, దూకుడు బండ్ల వ్యాపారులు నమోదు బాధ్యత మెప్మా, డి ఆర్ డి ఏ వారిదన్నారు. అంగన్వాడి కార్యకర్తలు, ఆయాలు బాధ్యత మహిళా, శిశు సంక్షేమ శాఖ వారిది, ఆశ కార్యకర్తలను వైద్య ఆరోగ్యశాఖ అధికారులు నమోదు చేయించాలన్నారు. వ్యవసాయ కూలీల పేర్లు చేర్చే బాధ్యత వ్యవసాయ శాఖ అధికారులదేనన్నారు. నిరుపేదలకు మేలు చేయడమే లక్ష్యంగా అధికారులు పనిచేయాలన్నారు. ఈ సమావేశంలో డిఆర్ఓ జి గంగాధర్ గౌడ్, కార్మిక శాఖ ఉప కమిషనర్ వెంకట శివప్రసాద్, పరిశ్రమల శాఖ జిఎం రామకృష్ణ, డిఈఓ శ్రీనివాస్, డ్వామా పిడి విజయలక్ష్మి, ఆర్‌డబ్ల్యుఎస్ అధికారి సి అనంతరాజు, జెడ్పి డిప్యూటీ సీఈవోలు, కమిటీలలోని ఆయా శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పారిశుధ్యం, నీటి సరఫరా పై క్షేత్రస్థాయిలో ప్రతి నిత్యం సిబ్బంది పర్యవేక్షించాలి



(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, జనవరి 9)
పట్టణంలో ప్రతిరోజూ పారిశుధ్యం, నీటి సరఫరా సిబ్బంది క్షేత్ర స్థాయిలో పర్యవేక్షణ చేయాలని, ప్రజలకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా సేవలు నిరంతరంగా అందించాలని మునిసిపల్ కమీషనర్ పర్వతనేని శ్రీధర్ అన్నారు. శుక్రవారం కనిగిరి పురపాలకసంఘము పరిధిలోని బిసి కాలనీ, గార్లపేట రోడ్డు, తీగలగొంది తదితర ప్రాంతాల్లో పర్యవేక్షించారు. ఈ సందర్భంగా కమీషనర్ పి.శ్రీధర్ మాట్లాడుతూ పారిశుధ్యం, విద్యుత్, నీటి సరఫరాలో సమస్యలు సంబందిత సచివాలయాలలో ఫిర్యాదు చేయాలన్నారు. ప్రజల నుండి వచ్చిన ఫిర్యాదులను నమోదు చేసుకుని నిర్ణీత గడువు లోపు పరిష్కరించాలని సచివాలయ సిబ్బందికి ఆదేశించారు. పారిశుధ్యం, త్రాగునీటి సరఫరా, డ్రైనేజీ నిర్వహణ వంటి మౌలిక వసతులపై ప్రజల అభిప్రాయాలను స్వీకరించారు. బి.సి కాలనీలో నివసించే ప్రాంతము నందు కొన్నిచోట్ల రోడ్లు, కాలువలు లేక ఇబ్బందులు పడుతున్నామని వర్షా కాలము నీరు నిలిచి నడక మార్గము కూడా ఉండదని కమీషనర్ దృష్టికి ప్రాంత ప్రజలు విన్నవించారు. తక్షణమే అంచనాలు తయారు చేసి పనులు ప్రారంభం చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఇంజనీరింగ్ సిబ్బందిని తెలిపారు. కాలనీలో బోరు పనిచేయడం లేదని ప్రజలు తెలపగా వెంటనే రిపేరు చేయించి నీటిని అందించాలని ఇంజనీరింగ్ కార్యదర్శికు ఆదేశించారు. తీగలగొందిలో గల అన్న క్యాంటీన్‌ను తనిఖీ చేసిన ఆహార నాణ్యత, పరిశుభ్రత, సేవలపై సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రజలకు శుభ్రమైన, నాణ్యమైన భోజనం అందేలా నిరంతరం పర్యవేక్షణ కొనసాగించాలని నిర్వకులకు సూచించారు. అనంతరం చాకిరాల సమీపంలో గల టిడ్కో గృహ సముదాయమును తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా అక్కడ జరుగుతున్న పనులను సిబ్బంది ద్వారా తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ ఐ.ప్రసాద్, టిపిఓ సువర్ణ కుమార్, శానిటరి ఇన్స్పెక్టర్ నాయబ్ రసూల్, టిడ్కో సి.ఎల్.టి అర్షద్, మునిసిపల్, సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.





## వీడ్కోలు సభ నిర్వహించిన ఉపసర్పంచ్ ఖాసీం నూతన డిప్యూటీ ఎంపిడివో బ్రహ్మయ్యకు సన్మానం





(షణ్ముఖ వెలుగు, కంభం, జనవరి 9)
కంభం గ్రామపంచాయతీలో విధులు నిర్వహించిన ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ పి రమేష్ రెడ్డికి వీడ్కోలు సభ కంభం గ్రామ పంచాయతీ ఆవరణలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. పదోన్నతి పై నెల్లూరు జిల్లా వెళ్లారు. అలాగే కొమరోలులో విధులు నిర్వహించిన దేవరశెట్టి బ్రహ్మయ్య పదోన్నతి తో కంభం డిప్యూటీ ఎంపీడీవోగా వచ్చినందుకు ఇరువురు అధికారులకు శాలువాలతో ఘనంగా కంభం ఉప సర్పంచ్ సయ్యద్ ఖాసిం చిరు సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా కంభం మండల ఎంపీడీవో టి వీర భద్రాచారి హాజరయ్యారు. ఇరువురు అధికారులు వారి విధి నిర్వహణలో చేసిన సేవలను గుర్తు చేసి అభినందించారు.

## బిఆర్ ఆక్స్ఫర్డ్ పాఠశాలలో ముందస్తు సంక్రాంతి వేడుకలు







(షణ్ముఖ వెలుగు, కందుకూరు, జనవరి 9)
పట్టణంలోని బిఆర్ ఆక్స్ఫర్డ్ ఒలంపియాడ్ పాఠశాలలో శుక్రవారం ముందస్తు సంక్రాంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు సాంప్రదాయ వస్త్రధారణతో పాఠశాల ప్రాంగణంలో ఆకర్షణీయంగా అలంకరించారు. రంగురంగుల రంగవల్లులతో ప్రాంగణమంతా కళకళలాడింది. బాలబాలికలపై భోగిపళ్లు పోసి యాజమాన్యం, ఉపాధ్యాయులు ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో విద్యా సంస్థల చైర్మన్ ఉన్నం భాస్కర రావు మాట్లాడుతూ చేతికి వచ్చిన ధాన్యానికి కృతజ్ఞతగా రైతుల శ్రమకు ప్రతిఫలంగా జరుపుకునే పండుగే సంక్రాంతి అని పేర్కొన్నారు. ఇది రైతుల పండుగ కావడంతో అందరికీ శుభాలు,ఆనందాన్ని తీసుకురావాలని ఆకాంక్షించారు. పాఠశాల డైరెక్టర్ జి బాల భాస్కరరావు మాట్లాడుతూ భోగి మంటలు చలిని పారద్రోలుతూ కొత్తదనాన్ని ఆహ్వానిస్తాయని తెలిపారు. సాంప్రదాయాలు, సంబరాలతో జరుపుకునే ఈ పండుగ ప్రతి ఒక్కరికీ శుభాలను అందించాలని ఆకాంక్షిస్తూ సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యా సంస్థల కరస్పాండెంట్ బండి వెంకటేశ్వర్లు, డైరెక్టర్ బి. నరేంద్ర బాబు, డీన్, ప్రిన్సిపాల్స్, తదితర ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# బస్టాండ్లు శుభ్రంగా, సుందరంగా ఉండాలి

## బాపట్ల జిల్లా కేంద్రం నుండి హైదరాబాద్, బెంగుళూరు, ఒంగోలుకు బస్ సర్వీసులు నడపాలి

## బాగా పని చేసిన అధికారులకు గుర్తింపు ఉంటుందిలి

### జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్



**(షణ్ముఖ వెలుగు, బాపట్ల, జనవరి 9)**

ఆర్టిసి బస్టాండ్లు నందు ప్రయాణికులకు సీటింగు, వెయిటింగ్, త్రాగునీరు, మరుగుదొడ్లు వంటి సౌకర్యాలు కల్పించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక జిల్లా కలెక్టరేట్‌లోని న్యూ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు ఏపిఎస్ఆర్టీసి ఆర్‌యం విమల, డిపో మేనేజర్లతో బాపట్ల జిల్లాలోని ఆర్టీసీ అందిస్తున్న సేవల పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆర్‌టిసి బస్టాండ్లు నందు ప్రయాణికులకు సీటింగు, వెయిటింగ్, త్రాగునీరు, మరుగుదొడ్లు వంటి సౌకర్యాలు కల్పించాల్సిన బాధ్యత ఆర్టీసీ అధికారులపై ఉందన్నారు. బస్టాండ్ నందు ప్లాట్ ఫారములు, ప్రతి రోజు పినాయల్ తో శుభ్రపరచడం తో పాటుగా బస్టాండ్ లో ప్రాంతాలను పరిశుభ్రముగా ఉంచాలన్నారు. ప్రతి బస్టాండ్ నందు ఆర్ ఓ త్రాగు నీరు ప్లాంట్ ఏర్పాటు చేయాలని, బస్టాండ్



ఆవరణలో ఉన్న భవనాలకు మరియు కాంపౌండ్ వాల్ చెట్ల కు పెయింటింగ్స్ వేయించాలని, ప్రయాణకులకు బస్ టైమింగ్స్ వంటి పూర్తి సమాచారం తెలియపరిసే బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. అనవసరమైన బ్యానర్స్ కట్ అవుట్లను తొలగించాలన్నారు. బస్టాండుల నందు మరుగుదొడ్ల మర్మతులు వెంటనే చేయాలని ఆదేశించారు. డ్రైవర్లు, కండక్టర్లు ఆర్‌టిసి అధికారులు ప్రజలతో మర్యాదపూర్వకంగా నడుచుకోవలన్నారు. ప్రయాణికులతో మర్యాదపూర్వకంగా నడుచుకొనే విధంగా, డ్రైవర్లు రాష్ డ్రైవింగ్ చేయకుండా శిక్షణలు ఇవ్వాలన్నారు. ఆర్‌టిసి సంస్థ ద్వారా ప్రజా సానుకూలత పెంచే విదంగా ఆర్‌టిసి అధికారులు సిబ్బంది పని చేయాలన్నారు. ఆర్‌టిసి పై ప్రయాణకులకు నమ్మకం కలిగే విధంగా ఆర్టీసీ అధికారులు పనిచేయాలని బాగా పని చేసిన అధికారులకు అవార్డులు అందజేయడం జరుగుతుందన్నారు. హైదరాబాద్, బెంగళూరు ముఖ్య పట్టణాలకు బాపట్ల జిల్లా కేంద్రం నుండి బస్సులు నడపాలని ఆర్ఎంను ఆదేశించారు. బాపట్ల జిల్లా కేంద్రం నుండి హైదరాబాదుకు ఇంద్ర ఏసి బస్సులు 2 సర్వీసులు నడపాలని, అదే విధంగా జిల్లా కేంద్రం నుండి రేపల్లెకు ఎక్స్ప్రెస్ బస్ నడపాలని, చీరాల బాపట్ల పొన్నూరు తెనాలికి, బాపట్ల చీరాల, ఒంగోలుకు, బాపట్ల చుండూరు మోదుకురుకు బస్ నడపాలని ప్రజలు కోరుతున్నారని తెలిపారు. ఇంకొల్లు, బూదవాడ, అద్దంకి కి బస్ నడపాలని, బాపట్ల నుండి పర్చూరుకు బస్సులు పెంచాలని ప్రజలు కోరుతున్నారని తెలిపారు. సంక్రాంతి పండగ సందర్భంగా జిల్లా కేంద్రం నుండి వివిధ ప్రాంతాలకు ప్రత్యేకంగా 30 బస్సు సర్వేసులు నడపడం జరుగుతుందని రీజనల్ మేనేజర్ విమల జిల్లా కలెక్టర్‌కు తెలియజేసారు. ఈ సమావేశంలో చీరాల, రేపల్లె డిపో మేనేజర్లు జె శ్యామల, వెంకటరమణ, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ కంచికామకోటి శంకర విద్యాలయం అత్యున్నత స్థాయికి ఎదగాలి

### ఒంగోలు ఎంపి మాగుంట శ్రీనివాసులురెడ్డి




**(షణ్ముఖ వెలుగు, పొదిలి, జనవరి 9)**

వేదం, విద్య, వైద్యం అందించాలనే సంకల్పంతో ప్రారంభించిన శ్రీ కంచికామకోటి శంకర విద్యాలయం అత్యున్నత స్థాయి ఎదగాలని ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసరెడ్డి అన్నారు. మండలంలోని ఓబులక్కపల్లె గ్రామంలో నెలకొల్పిన శ్రీ కంచికామకోటి శంకర విద్యాలయం స్పార్థా స్పోర్ట్స్ డే వేడుకల సందర్భంగా ముఖ్య అతిధిగా హాజరై ఆటల పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు ఎంపి మాగుంట బహుమతులు అందించారు. విలువలతో కుడిన నాణ్యమైన విద్యా గ్రామీణ ప్రాంత పిల్లలకు అందిస్తున్నందుకు పాఠశాల యాజమ్యాన్ని ఆయన అభినందించారు. ఇటువంటి పాఠశాలలో చదివిన ప్రతి విద్యార్ధి ఉన్నతిస్థాయికి ఎదుగతారని చదువుతోపాటు సంస్కారం కుడా నేర్చుకుంటారని కనిగిరి డిఎస్పి సాయిఈశ్వర్ యశ్వంత్ అన్నారు. పాఠశాల అభివృద్ధి ఎటువంటి సహయ సహకారాలు కావాలన్న అందిస్తామని మార్కాపురం నియోజకవర్గ ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి సొదరుడు రామిరెడ్డి అన్నారు. అనంతరం వివిధ ఆటలపోటిల్లో గెలుపొందిన విద్యార్దులకు ఎంపి, డిఎస్పి చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ పద్మ గాయత్రి, పాఠశాల వైస్ ప్రెసిడెంట్ గుడా రామ్మోహన్ కరస్పాండెంట్ ప్రభాకర్, మెంబర్ మణిశర్మ, తదితరులు పాల్గొన్నారు.

## రాజముద్రతో రీ సర్వే పట్టాదార్ పాస్ పుస్తకాలు పంపిణీ వేగంగా పూర్తి చేయాలి

### జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్



**(షణ్ముఖ వెలుగు, బాపట్ల, జనవరి 9)**

రాజముద్రతో రీ సర్వే పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీ ప్రక్రియ వేగంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ తెలిపారు. రెవెన్యూ అంశాల పై ఆర్డీవోలు, మండల తహసిల్దార్లతో శుక్రవారం స్థానిక కలెక్టరేట్ నుంచి ఆయన వీక్షణ సమావేశం నిర్వహించారు. రీ సర్వే పట్టాదారు పాసుపుస్తకాలను ఈ నెల 12వ తేదీలోగా లబ్ధిదారులకు అందజేయాలని కలెక్టర్ ఆదేశించారు. పంపిణీ కార్యక్రమంలో ఈకెవైసీ ప్రక్రియ తప్పనిసరిగా నిర్వహించాలన్నారు. ఇంకొల్లు మండలంలో ఎనిమిది శాతం, వేటపాలెం మండలం కడవకుదురు గ్రామంలో 7.96 శాతం ఉండడం పై అరా తీశారు. ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాల మేరకు కార్యక్రమాన్ని పూర్తి చేయాలన్నారు. పాసు పుస్తకాలాన్ని సిద్ధంగా ఉన్నప్పటికీ జాప్యం జరగడం ఏమిటని ప్రశ్నించారు. 30 గ్రామాలలో నాలుగో విడత రీ సర్వేలో జరుగుతున్నాయన్నారు. క్షేత్రస్థాయిలో పరిశీలించిన తదుపరి రీ సర్వే నిక్కచ్చిగా ఉండాలన్నారు. రీ సర్వే జాగ్రత్తగా చేస్తేనే భూ సమస్యలన్ని పరిష్కారమవుతాయని, ప్రజలకు మేలు జరుగుతుందన్నారు. భూ సమస్యలకు పూర్తిస్థాయిలో పరిష్కరించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని ప్రభుత్వం సమర్ధంగా నిర్వహిస్తుందన్నారు. కుల ధ్రువీకరణ పత్రాలను సుమోటోగా విచారించి సంబంధిత వెబ్ సైట్ లో ఉంచాలని కలెక్టర్ ఆదేశించారు. సాధారణంగా వచ్చే అర్జీలను నిశితంగా పరిశీలించి పరిష్కరించాలన్నారు. ఇంటిగ్రేటెడ్ కుల ధ్రువీకరణ పత్రాల విచారణ వేగంగా పూర్తి చేయాలన్నారు. అర్జీలు పెండింగ్ లో లేకుండా చూడాలన్నారు. క్షేత్ర స్థాయిలో సమస్యలు వస్తే వెంటనే స్పష్టమైన నివేదిక ఇవ్వాలన్నారు. నీటి తీరువా పన్నులు లక్ష్యం మేరకు వసూలు చేయాలన్నారు. పన్నుల వసూలులో జాప్యం ఉండరాదన్నారు. ఇంటి నివేశన స్థలాలు, గృహ నిర్మాణాల కొరకు నమోదైన అర్జీలను తక్షణమే పరిష్కరించాలని సూచించారు. అధికారులు నిబద్ధతతో పనిచేయాలని పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో జిల్లా సంయుక్త కలెక్టర్ భావన విశిష్ట, డిఆర్ఓ జి గంగాధర్ గౌడ్, ఆర్డీవోలు గ్లోరియా, రామలక్ష్మి, లావణ్య, సర్వే ల్యాండ్ ఏడి అల్తాఫ్, ఇ డిఎం కుమార్ రాజన్, తదితరులు పాల్గొన్నారు.

## విశాఖ పట్నంలో ఏఐఎస్ఎఫ్-ఏఐవైఎఫ్ నాయకుల పై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలి

### నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి ఇవ్వాలంటు విద్యార్థి, యువజన సంఘాల నిరసన

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 9)**




విద్యార్థి యువజన నాయకులపై అక్రమ కేసులు రౌడీషీట్లు ఎత్తివేయాలని విద్యార్థి, యువజన సంఘాల ఆధ్వర్యంలో ఒంగోలులో అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఆర్ కరుణానిధి, పి ప్రభాకర్, వైయస్సార్ యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు గొంగటి శ్రీకాంత్‌రెడ్డి, వైయస్సార్ విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షులు పల్నాటి రవీంద్రారెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు ఫీజు రీఇంబర్స్ మెంట్, స్కాలర్ షిప్స్‌లు కావాలని, యువత మత్తు పదార్థాలైన డ్రగ్స్, గంజాయి, మద్యానికి దూరంగా వుండాలని, కల్తీ ఆహారం అనారోగ్యాన్ని తెచ్చిపెడుతుందని, దాన్ని నివారించాలని, నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించింది. నిరుద్యోగులుగా వున్నవారికి నెలకు రూ.3,000లు నిరుద్యోగ భృతి చెల్లించాలని ఇలాంటీ వాటి గురించి అడిగితే మాట్లాడితే రౌడీ షీట్‌లు ఓపెన్ చేస్తారా అని వారు ప్రశ్నించారు. రౌడీలు ఇలాంటి వాటికి వ్యతిరేకంగా పోరాడతారా? రౌడీలకి, ప్రజా సమస్యలపై పోరాడే వారికి తేడా తెలీదా? కేంద్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వం ఇలాంటి అనాలోచిత నిర్ణయాలు తీసుకుంటే దానివల్ల భవిష్యత్తులో నష్టపోయేది అధికార పక్షమే అని, విద్యార్థులు, యువజనులు, నిరుద్యోగుల సహకారంతోనే మీరు అధికారంలోకి వచ్చారనే విషయాన్ని మరొక్కసారి గుర్తుకు తెచ్చుకోవాలని వారు అన్నారు. డబల్ ఇంజన్ సర్కార్ అని చెప్పి రాష్ట్రానికి అధిక నిధులు తీసుకు వచ్చి అభివృద్ధి చేయాలి గాని వైద్య విద్య వ్యవస్థను కార్పొరేట్లకు తాకట్టు పెట్టడం ఏంటని వారు ప్రశ్నించారు. ఇప్పటికైనా ప్రభుత్వం పునరాలోచించాలి. నాయకుల పై పెట్టిన అక్రమ కేసులు ను వెంటనే ఎత్తివేయాలని, నిరుద్యోగ సమస్యలు పరిష్కరించాలని వారు కోరారు. ఈ నిరసన కార్యక్రమంలో ఏఐవైఎఫ్ నాయకులు గోపి, మరియ బాబు, శ్రీకాంత్, వైయస్సార్ యువజన నాయకులు పాకనాటి మహానందరెడ్డి, ఒంగోలు నియోజకవర్గ వైయస్సార్ విద్యార్థి విభాగం అధ్యక్షులు వేముల

# రోడ్ల వెడల్పుకు ప్రణాళిక

### కమిషనర్ పర్వతనేని శ్రీధర్

**(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, జనవరి 9)**



కనిగిరి పురపాలక సంఘానికి చెందిన భవిష్యత్తు బృహత్తర ప్రణాళిక పురపాలక సంఘం అధికారులు సిద్ధం చేసి పురపాలక సంఘం కార్యాలయము నందు, తహశీల్దారు వారి కార్యాలయం నందు, మండల పరిషత్ అభివృద్ధి అధికారి వారి కార్యాలయము నందు ప్రదర్శించినట్లు మునిసిపల్ కమీషనర్ పర్వతనేని శ్రీధర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. కనిగిరి పట్టణ పరిధిలోని ప్రస్తుతము ఉన్న రోడ్లను వెడల్పు చేయుటలో భాగంగా బృహత్తర ప్రణాళిక సిద్ధం చేయుట జరిగింది. సదరు కనిగిరి పట్టణ పరిధి లోని కొత్త రోడ్లు 2041 సంవత్సరం వరకు పట్టణ అభివృద్ధిని గుర్తించి తగు చర్యలు నిమిత్తము ప్రతిపాదించినట్లు తెలిపినారు. సదరు ప్రణాళిక లో ఏదేని సందేహాలు, సలహాలు మరియు అభ్యంతరాలు ఉన్న యెడల 30 పని దినములలోపు అనగా తేది. 07.02.2026 వరకు ఈ కార్యాలయపు పట్టణ ప్రణాళిక అధికారి వారిని కార్యాలయపు పని వేళల యందు సంప్రదించి వివరములు తెలుసుకోవచ్చన్నారు. ఏదేని అభ్యంతరాలు, సలహాలు, సూచనలు ఉన్న యెడల లిఖిత పూర్వకంగా పురపాలకసంఘం కార్యాలయం పట్టణ ప్రణాళికా విభాగం నందు అందజేయాలని కోరారు.

## రాజముద్ర పాస్ బుక్ రైతులకు ప్రభుత్వం కల్పించే భరోసా



**(షణ్ముఖ వెలుగు, చిన్నగంజాం, జనవరి 9)**

భూమే ప్రాణంగా బతికే రైతులకు భూ సమస్యలు లేకుండా చేయడం కోసమే రాజముద్రతో కూడిన పాస్ బుక్ లను పంపిణీ చేస్తున్నట్లు మండల తహశీల్దార్ జే ప్రభాకరరావు అన్నారు. శుక్రవారం మండలంలో కడవకుదురు, గోనసపూడి,చింతగుంపల గ్రామాల్లో మీ భూమి-మీ హక్కు లో భాగంగా కోత్త పాస్ బుక్ లను పంపిణీ నిర్వహించారు.ఇ కార్యక్రమంలో పర్చూరు ప్రత్యేక అధికారి లవన్న పాల్గొన్నారు.ఇ సందర్భంగా లవన్న మాట్లాడుతూ కోత్త పాస్ బుక్ రైతులకు ప్రభుత్వం కల్పించే భరోసా అని ప్రస్తుతం ఇస్తున్న కొత్త పట్టాదార్ పాస్ పుస్తకాల ద్వారా తమ భూమి భద్రంగా ఉందా.. లేదా.. అనే విషయాన్ని రైతులు ఎప్పటికప్పుడు తెలుసుకోవచ్చు అని అన్నారు. రికార్డుల్లో ఏమైనా మార్పులు చేర్పులు చేస్తేడ కచ్చితంగా భూ యజమాని అనుమతితోనే జరగాల్సి ఉంటుంది. రికార్డులు భద్రంగా ఉండేలా కొత్త పాస్ పుస్తకాలు అందిస్తూన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ సుజత, అర్ఐ దానియేలు, విఆర్వోలు నాగేశ్వరరావు, పద్మ ,నాగరాజు,చెంచు పున్నమ్మ, రాధిక, శ్రీదేవీ, కళ్యాణ్, అమంచి సత్యం, మునిర్ పాల్గొన్నారు.

## శ్రీ సాయి పాఠశాల నందు ముందస్తు సంక్రాంతి సంబరాల వేడుకలు



**(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, జనవరి 9)**

మండల కేంద్రమైన ఉలవపాడు శ్రీ సాయి పాఠశాల నందు శుక్రవారం ముందస్తు సంక్రాంతి సంబరాలు రంగ రంగ వైభవంగా జరిగాయి. భోగిమంటలతో కార్యక్రమాన్ని ప్రారంభించి లక్ష్మీ పూజ, చిన్నారులను భోగి పండ్లు పోసి ఆశీర్వదించారు. ఈ





సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన వైయస్సార్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కేశవరపు జాలిరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు మంచి నడవడికను, తల్లిదండ్రుల పట్ల గౌరవాన్ని ప్రదర్శిస్తూ, దేవుని పట్ల భయభక్తులు కలిగి, ప్రతి పండుగను ఎంతో చిత్తశుద్ధితో శ్రద్ధతో జరుపుకుంటూ, దేవుని యొక్క ఆశీస్సులు వారిపై మెండుగా ఉండాలని కోరుకుంటూ విద్యార్థులను భోగి పండ్లు పోసి సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ సాయి పాఠశాల కరస్పాండెంట్ కేశవరపు వెంకట శేషమ్మ, ప్రిన్సిపల్ ఎల్ మౌనిక, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘణంగా ముందోస్తు సంక్రాంతి వేడుకలు



**(షణ్ముఖ వెలుగు, చిన్నగంజాం, జనవరి 9)**

మండలంలోని రామచంద్రనగర్ ఎంపీపీ స్కూల్ నందు పాఠశాల హెడ్ మాస్టర్ రసూల్ శుక్రవారం సంక్రాంతి సంబరాలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. సంక్రాంతి సంబరాలు భాగంగా నిర్వహించిన ముగల పోటీల్లో విద్యార్థులు రంగురంగుల ముగ్గులు వేశారు. ముగ్గుల పోటీలలో గెలిచిన విద్యార్థులకు బహుమతులు ఇవ్వడం జరిగింది.ఇ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో పాఠశాల హెడ్ మాస్టర్ రసూల్ మాట్లాడుతూ పాఠశాల లోని విద్యార్థులకు శుభాకాంక్షలు తెలుపుతూ ప్రతి ఒక్క విద్యార్థి బాగా చదువుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెడ్ మాస్టర్ రసూల్, చిన్నగంజాం ప్రాధమిక పాఠశాల హెడ్ మాస్టర్ వెంకటేశ్వర్లు, టీచర్ సిద్ధం నాగమల్లేశ్వరరావు, సురేంద్ర, రామకృష్ణరెడ్డిలు పాల్గొన్నారు.

# రహదారి భద్రతపై అవగాహన సదస్సు





(షణ్ముఖ వెలుగు, కందుకూరు, జనవరి 9)

37 వ జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాలలో భాగంగా శుక్రవారం కందుకూరు ప్రాంతీయ రవాణా శాఖ అధికారి వారి కార్యాలయము నందు స్కూల్, కాలేజీ బస్సు, ఆటో డ్రైవర్లకు రహదారి భద్రత పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కందుకూరు ప్రాంతీయ రవాణాశాఖ అధికారి టీవీ నాగలక్ష్మి మాట్లాడుతూ ఈ మధ్యకాలంలో ఎక్కువగా ప్రమాదాలు జరుగుతున్న నేపథ్యంలో వారికి వినూత్నంగా కథ రూపంలో ప్రమాదాల నివారణకు తీసుకోవలసిన జాగ్రత్తల గురించి వారికి అర్థమయ్యేలా వివరిస్తూ రహదారి భద్రత పై అవగాహన కలిగేలా వివరించారు. స్కూల్, కాలేజి డ్రైవర్ సోదరులందరూ కూడా పిల్లలు బస్సు దిగిన తర్వాత సురక్షితంగా రోడ్డు దాటారా లేదో చూసుకున్న తర్వాత మాత్రమే బస్సులు డ్రైవ్ చేయాలని తెలియజేశారు. అదేవిధంగా ఆటో డ్రైవర్ సోదరులనుదేశించి మాట్లాడుతూ ప్రతి ఒక్క ఆటో డ్రైవర్ మీయొక్క వాహనమునకు సంబంధించిన ధ్రువపత్రాలను అందుబాటులో ఉంచుకోవాలని అదేవిధంగా మితిమీరిన వేగంతో వాహనం నడపరాదని, డ్రైవర్ పక్కన ఎక్స్ట్రా సీటింగ్‌ని తొలగిస్తామని, మద్యం సేవించకుండా వాహనం నడుపుతామని, ఎక్కువమంది ప్రయాణికులు ఎక్కించమని బస్ మరియు ఆటో డ్రైవర్ సోదరులందరి చే ప్రతిజ్ఞ చేయించడం జరిగినది. ఈ కార్యక్రమంలో కందుకూరు ఎంవీఐ జె అనిల్ కుమార్ గారు మాట్లాడుతూ ప్రతి ఒక్క స్కూల్ బస్సు మరియు ఆటో డ్రైవర్ల వయస్సు రీత్యా అందరూ కూడా ప్రతినెల మీయొక్క కంటి పరీక్షలు మరియు బిపి,షుగర్ పరీక్షలు తప్పనిసరిగా చేయించుకోవాలని, ప్రతి ఒక్క డ్రైవర్ మానసిక ఒత్తిడికి లోనవ్వకుండా ప్రతిరోజు 8 గంటలసేపు నిద్ర పోవాలని తెలియచేశారు. అలాగే ఎక్కువమంది ఆటో డ్రైవర్లు మరియు బస్ డ్రైవర్లు వాహనం నడుపు సమయంలో ఒక్క చేత్తో స్టీరింగ్ ను వాడటం గమనించడం జరిగింది అలా వాహనం నడుపుట వల్ల వాహనం అదుపు తప్పి ప్రమాదాలు ఎక్కువగా జరిగే అవకాశాలు ఉన్నాయి. సెల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవ్ చేయరాదని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కందుకూరు ప్రాంతీయ రవాణా శాఖ కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎన్ఎస్ఎస్ ముగింపు వేడుకలు







(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, జనవరి 9)

మండల కేంద్రమైన ఉలవపాడు జి వివిఎస్ఎం ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు శుక్రవారం ఎన్ఎస్ఎస్ స్పెషల్ క్యాంపు ముగింపు వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమం లో ప్రిన్సిపాల్ కె శ్రీనివాసరావు అధ్యక్షత వహించగా ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ గారపాటి గోపీ చంద్ ప్రకాష్ పాల్గొని ఇన్ని రోజులు ఎన్ఎస్ఎస్ స్పెషల్ క్యాంపు లో విద్యార్థులు చేసిన సామాజిక సేవను కొనియాడారు. చీూా స్పెషల్ క్యాంపు లో విద్యార్థులకు నిర్వహించిన పోటీలలో గెలుపొందిన వారికి ప్రిన్సిపాల్, అధ్యాపక బృందం బహుమతి ప్రధానోత్సవం చేసారు. అనంతరం విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమంలో పాల్గొన్నారు.

## మహిళాభివృద్ధి సంక్షేమానికి చర్యలు చేపట్టాలి

వెలుగు ప్రాజెక్టు డైరక్టర్ నారాయణరావు





(షణ్ముఖ వెలుగు, కందుకూరు, జనవరి 9)

ప్రకాశం జిల్లా డిఆర్డిఏ ప్రాజెక్టు డైరెక్టర్ నారాయణరావు శుక్రవారం కందుకూరు నియోజకవర్గంలోని ఐదు మండలాల వెలుగు శాఖ సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. కందుకూరు నియోజకవర్గం ఇటీవల ప్రకాశం జిల్లాలో కలిసిన నేపథ్యంలో ఆయన ఈ సమీక్ష సమావేశం నిర్వహించారు. కందుకూరు ఆర్డీవో ఆఫీస్ మీటింగ్ హాల్ నందు జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని మహిళాభివృద్ధి సంక్షేమానికి అవసరమైన చర్యలు గురించి సిబ్బందికి పలు సలహాలు, సూచనలు చేశారు. డిఆర్డిఏ వెలుగు ద్వారా చేపడుతున్నటువంటి బ్యాంకు లింకేజీ, శ్రీనిధి, సిఐఎఫ్ ఉన్నతి మొదలగు వాటి గురించి ప్రతి నెల గ్రామ స్థాయిలో సమావేశాలు ఏర్పాటు చేసి వాళ్లకు కావాల్సిన జీవనోపాధి ఏర్పరచుకునే విధంగా ప్రోత్సహించి సకాలంలో తిరిగి చెల్లించే విధంగా చేస్తూ ప్రతి నెల రికార్డ్స్ అప్డేట్ చేయాలని చెప్పారు. సమావేశంలో ఏపీడి నేలకంతేశ్వర్‌రెడ్డితో పాటు కందుకూరు నియోజకవర్గ పరిధిలోని ఏపీఎంలు, సీసీలు, వివోఏలు పాల్గొన్నారు.

## ఘన సన్మానం



(షణ్ముఖ వెలుగు, కంభం, జనవరి 9)

మండలంలోని కంభం గ్రామ పంచాయతీలో ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ గా విధులు నిర్వర్తించిన పి రమేష్‌రెడ్డి పదోన్నతి పై నెల్లూరుకు వెళ్తున్నారు. ఈ క్రమంలో కంభం అర్బన్ కాలనీలో తెలుగుదేశంపార్టీ నేతలు గుర్రం రాజు, షేక్ షక్షావలి(జేడీ బాబు) పూలమాలతో ఘనంగా సన్మానించారు.

## జాతీయ రహదారి భద్రతా మహోత్సవాలు 2026 శిక్షణతో భద్రత సాంకేతికత ద్వారా పరివర్తన



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 9)

జాతీయ రహదారి భద్రత మాస ఉత్సవాలు 2026 లో భాగంగా ఈరోజు హెల్మెట్ ధరించి ద్విచక్ర వాహనం నడుపుటపై మహిళలకు హెల్మెట్ అవగాహన బైక్ ర్యాలీ జరిగినది. ఈ మహిళా ద్విచక్ర వాహన ర్యాలీని నగర మేయర్ గంగాడ సుజాత, ఉప రవాణా కమిషనర్ ఆర్ సుశీలలు జండా ఊపి ప్రారంభించారు. ఈ మహిళా హెల్మెట్ అవగాహన ద్విచక్ర వాహన ర్యాలీ చర్చి సెంటర్, కలెక్టర్ ఆఫీస్ సర్కిల్ నుండి 100 ద్విచక్ర వాహనంలతో అద్దంకి బస్టాండ్ మీదుగా కర్నూల్ రోడ్ జంక్షన్ కు చేరుకొని తిరిగి అద్దంకి బస్టాండ్






నుండి కొత్తపట్నం బస్టాండ్ వద్దకు వచ్చి హెల్మెట్ ధారణ, రహదారి భద్రతా నియమాల మీద మానవహారం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మెప్మ మహిళా ఉద్యోగస్తులు, ఎన్ జి ఓ మహిళా వింగ్ మహిళా ఉద్యోగులు, మాధవీలత డిస్ట్రిక్ట్ మహిళా ప్రెసిడెంట్, ద్విచక్ర వాహన డీలర్ మహిళా ఉద్యోగస్తులు, మోటార్ వాహన తనిఖీ అధికారులు కే రామచంద్రరావు, ఎల్ సురేంద్ర ప్రసాద్, సహాయ మోటార్ వాహన తనిఖీ అధికారులు ధర్మేంద్ర, కే జయప్రకాష్, బి భాను ప్రకాష్, డి జస్వంత్, ఒంగోలు ట్రాఫిక్ పోలీస్, హోంగార్డులు, ఆఫీసు సిబ్బంది పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీ





(షణ్ముఖ వెలుగు, మార్కాపురం టౌన్, జనవరి 9)

మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి సతీమణి కందుల వసంత లక్ష్మి మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన వారు గతంలో అనారోగ్యంతో బాధపడుతూ హాస్పిటల్‌లో చికిత్స తీసుకున్న తరువాత ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న వారికి సీఎం సహాయనిధి నుండి వచ్చిన చెక్కులను శుక్రవారం ఆమె పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె బాధితుల నివాస గృహాలకు చేరుకుని స్వయంగా వారికి చెక్కులు అందజేసి వారి బాగోగులు అడిగి తెలుసుకున్నారు. మీకు అండగా కూటమి ప్రభుత్వం ఉందని, ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి మీకు తోడుగా నిలుస్తారని ఆమె తెలిపారు. చెక్కులు అందుకున్న వారిలో ఇస్మాయిల్ కుమారి (బోడపాడు) రూ.40,984, ముంగమూరి గాయత్రి (చింతకుంట) రూ.32,225, జవ్వాజి అన్షితరెడ్డి (దరిమడుగు) రూ.51,939, శేనిగే శ్రీ చైతన్య (గజ్జలకొండ) రూ.45 వేలు, మేకల రాజులు (కొట్టాలపల్లి) రూ.20,100, మాదాల చిన్న పుల్లయ్య (మాల్యవంతునిపాడు) రూ.1,62,319, రాచగొర్ల ఆవులక్క (మన్యంవారి పల్లె) రూ.40,166, గొలమారు రామకృష్ణారెడ్డి (మిట్టమీద పల్లె) రూ.40,600, చిన్ని పెద్ద గురువమ్మ (రాయవరం) రూ.15వేలు, కుందూరు ఆంజనేయరెడ్డి (గొట్టే పడియ) రూ.30వేలు వెరసి మొత్తంగా రూ.4,78,333లు చెక్కులను వారికి అందజేశారు.





## క్విస్ కళాశాలలో ఉత్సాహంగా సంక్రాంతి సంబరాలు

సాంప్రదాయ వస్త్రధారణలో అలరించిన విద్యార్థులు

భోగిమంటల చుట్టు నృత్యం చేస్తూ సందడి







(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 9)

ఒంగోలులోని క్విస్ ఇంజనీరింగ్ కళాశాలలో ముందస్తు సంక్రాంతి సంబరాలు శుక్రవారం ఉత్సాహంగా జరిగాయి. సాంప్రదాయ వస్త్రధారణలో విద్యార్థులు, ఉపాధ్యాయులు గొబ్బెమ్మ పాటలు పాడుతూ ముత్యాల ముగ్గులు వేస్తూ అలరించారు. సంక్రాంతి సంబరాల్లో భాగంగా విద్యార్థులంతా సామూహికంగా పొంగలి వండి నైవేద్యంగా సమర్పించారు. భోగి మంటలు వెలిగించి, చుట్టూ ముత్యాల ముగ్గులు వేసి ఆడిపాడారు. ఈ సందర్భంగా విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. విద్యార్థులకు, తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు, ప్రజలకు క్విస్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ నిడమానూరి సూర్య కల్యాణ్ చక్రవర్తి, ఎగ్జిక్యూటివ్ వైస్ ఛైర్మన్ డాక్టర్ నిడమానూరి శ్రీ గాయత్రి దేవి భోగి, సంక్రాంతి, కనుమ శుభాకాంక్షలు తెలియజేశారు. సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించే విధంగా ఇలాంటి వేడుకలు నిర్వహించడం వల్ల విద్యార్థులకు కూడా పండగ విశిష్టత తెలుస్తుందని వారు అభిప్రాయపడ్డారు. వేడుకల్లో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వైవి హనుమంతరావు, డీన్ అకడమిక్స్ డాక్టర్ సత్యమెహర్, వివిధ విభాగాల హెచ్ వోడీలు, డీన్ లు, డైరెక్టర్లు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

### క్విస్ స్కూల్‌లో ముందస్తు సంక్రాంతి సంబరాలు

క్విస్ హైస్కూల్ లో ముందస్తు సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. భోగి మంటల చుట్టు విద్యార్థులు డ్యాన్సులు చేస్తూ సందడి చేశారు. చిన్నారులకు భోగిపండ్లు పోశారు. గాలిపటాలు ఎగరేస్తూ సందడి చేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపల్ డాక్టర్ కమలేశ్వరి, ప్లానింగ్ ఆఫీసర్ శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.


On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL/2023/89152, e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com

# టిఫిన్ చేసి... వెళ్ళండి!
# విద్యార్థుల పట్ల వార్డెన్ ప్రత్యేక శ్రద్ధ







**(షణ్ముఖ వెలుగు, దర్శి ఇన్‌ఛార్జి, జనవరి 9)**

సంక్రాంతి పండుగ దృష్ట్యా శనివారం నుంచి సంక్షేమ హాస్టళ్లకు ప్రభుత్వం సెలవులు ప్రకటించడంతో విద్యార్థులందరూ ఇంటికి వెళ్లేందుకు సిద్ధమయ్యారు. శుక్రవారం సాయంత్రం నుంచే వెళ్లేందుకు సిద్ధపడిన విద్యార్థుల పట్ల దొనకొండలోని బాలుర సాంఘిక సంక్షేమ హాస్టల్ -1 వార్డెన్ ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు. దూర ప్రాంతాలకు వెళ్లే విద్యార్థులు ఇబ్బందులు పడకూడదన్న ఆలోచనతో శుక్రవారం హాస్టల్ లోనే బస చేసి, శనివారం ఉదయం టిఫిన్ తిని వెళ్లాలని విద్యార్థులకు సూచించారు. జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి ఎన్ లక్ష్మా నాయక్ శుక్రవారం రాత్రి హాస్టల్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన సమయంలో విద్యార్థులు ఈ విషయాన్ని ఆయన దృష్టికి తెచ్చారు. విద్యార్థుల భద్రత, ప్రయాణ సౌకర్యం పై ప్రత్యేక శ్రద్ధ చూపిన హాస్టల్ వార్డెన్ జి మంత్రు నాయక్ ను లక్ష్మానాయక్ అభినందించారు. హాస్టల్ లోని సౌకర్యాలు, విద్యా ప్రమాణాలు మరియు పారిశుధ్యాన్ని ఆయన క్షుణ్ణంగా పరిశీలించారు. వంటగది, స్టోర్ రూమ్, తాగునీటి వసతులను తనిఖీ చేశారు. విద్యార్థులకు వడ్డిస్తున్న భోజనం, చికెన్, భగారా రైస్ ను ఆయన స్వయంగా విద్యార్థులతో కలిసి తిని రుచి చూసి, ఆహార నాణ్యతపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ హాస్టల్ లో పూర్తిస్థాయిలో 200 మంది విద్యార్థులు ఉన్నారు. విద్యార్థులతో లక్ష్మానాయక్ ప్రత్యేకంగా మాట్లాడారు. 10వ తరగతి విద్యార్థులు 100 శాతం ఉత్తీర్ణత సాధించడమే లక్ష్యంగా ప్రభుత్వం రూపొందించిన '100 రోజుల ప్రత్యేక ప్రణాళిక' ను పక్కాగా అమలు చేయాలని సిబ్బందికి ఆయన స్పష్టం చేశారు. చదువులో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. వసతి గృహాల్లో ప్రతిరోజూ 'ముస్తాబు' (పరిశుభ్రత) కార్యక్రమం నిర్వహించాలని, విద్యార్థులకు కాచి వడపోసిన మంచినీటినే అందించాలని ఆదేశించారు.

## రాధిక హైస్కూల్లో ముందస్తు సంక్రాంతి సంబరాలు



**(షణ్ముఖ వెలుగు, బద్వేల్, జనవరి 9)**

బద్వేల్ పట్టణంలో శుక్రవారం రాధిక హైస్కూల్ లో ముందస్తు సంక్రాంతి సంబరాలు ఘనంగా జరిగాయి. ఇందులో భాగంగా అందమైన రంగవల్లులు వేయడం, గాలిపటాలు ఎగురువేయడం జరిగింది. అనంతరం విద్యార్థినీ విద్యార్థులు ప్రదర్శించిన చక్కని సంప్రదాయ నృత్యాలు, గొబ్బిళ్ళ పాటలు అందరిని అలరించాయి. విద్యార్థులు ఎంతో సంతోషంగా గడిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ రామన బోయిన విజయభాస్కర్, హెడ్మాస్టర్ శ్రీ రామ్ బుజ్జి, ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## చరిత్ర చెప్పుకునేలా అభివృద్ధి పై చెరగని ముద్ర వేయాలి

**ఎమ్మెల్యే జూలకంటి**




**(షణ్ముఖ వెలుగు, మాచర్ల టౌన్, జనవరి 9)**

చరిత్ర చెప్పుకునేలా మాచర్ల పట్టణ అభివృద్ధిపై చెరగని ముద్ర వేయాలని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి అధికారులకు సూచించారు. శుక్రవారం స్థానిక మున్సిపల్ సమావేశ మందిరంలో పట్టణ పరిధిలోని రోడ్డు విస్తరణ పనుల్లో భాగంగా మున్సిపల్, ఆర్ అండ్ బి, విద్యుత్, జాతీయ రోడ్ల అథారిటీ, గుత్తేదారుల ప్రతినిధులతో ఎమ్మెల్యే జూలకంటి సమీక్షించారు. నాలుగు లైన్ల రోడ్డు విస్తరణ, సైడ్ డ్రెయిన్లు, రోడ్డుకు ఇరువైపులా పచ్చదనం, పార్క్ సెంటర్ ఆధునీకరణ, సెంట్రల్ లైటింగ్ ఏర్పాట్లు వంటి వాటిపై తయారుచేసిన రోడ్డు మ్యాప్ ను ఆయన పరిశీలించారు. సంబంధిత శాఖల అధికారులు నెలకొన్న చిన్న చిన్న అడ్డంకులను ఎమ్మెల్యేకు విన్నవించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జూలకంటి మాట్లాడుతూ.. మాచర్ల పట్టణం నలుదిశల అభివృద్ధి కోసం కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని, అధికారులు సమిష్టి సమన్వయంతో సుందరీకరణకు పాటుపడాలని కోరారు. మొత్తం 4 కిలోమీటర్ల రోడ్డు నిర్మాణ పనుల్లో తలెత్తే సున్నితమైన సమస్యలను అధికారులు సమావేశాలు నిర్వహించి, ప్రజలకు వివరించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖ అధికారులు, కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పెట్రోల్ బంక్ నిర్మాణానికి స్థలాన్ని పరిశీలించిన కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్

**(షణ్ముఖ వెలుగు, బాపట్ల, జనవరి 9)**



బాపట్ల నగరంలో ప్రజల సౌకర్యార్థం పెట్రోల్ బంక్ నిర్మాణానికి జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ స్థల పరిశీలన చేసి అధికారులకు పలు సూచనలు చేశారు. శుక్రవారం బాపట్ల నగరంలోని పాత బస్టాండ్ వద్ద పెట్రోల్ బంక్ నిర్మాణానికి జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా పాత బస్టాండ్ వద్ద సర్వే నెంబర్ 636 లో గల 12.5 సెంట్లు ఖాళీ స్థలాన్ని ఆయన పరిశీలించారు. ఖాళీ స్థల ప్రాంతంను మ్యాప్ ద్వారా నగర సర్వేయర్ కలెక్టర్ కు వివరించారు. గతంలో ఈ ప్రాంతంలో పెట్రోల్ బంక్ ఉండేదని, ఆ పెట్రోల్ బంక్ రోడ్డు విస్తీర్ణంలో తీసివేయడమైనదని, పెట్రోల్ బంక్ నిర్వాహకులకు ఇచ్చిన స్థల లీజుకాల పరిమితి కూడా పూర్తి అయిందని మున్సిపల్ కమిషనర్ కలెక్టర్ కు వివరించారు. పెట్రోల్ బంక్ నిర్వహణకు సంబంధించి అన్ని పరిమితులు, అనుమతుల గురించి కలెక్టర్ మున్సిపల్ కమిషనర్ను ఆరా తీశారు. పెట్రోల్ బంక్ నిర్మాణానికి సంబంధించి ఆయా కంపెనీల నుండి అనుమతులు వచ్చాయని, పెట్రోల్ బంక్‌కు స్థల కేటాయింపుకు అనుమతి కొరకు ప్రతిపాదనలు కలెక్టర్ కార్యాలయమునకు అందజేయడమైనదని, అనుమతి రావాల్సి ఉన్నదని మున్సిపల్ కమిషనర్ కలెక్టర్‌కు తెలిపారు. పెట్రోల్ బంక్ ఏర్పాటుకు నిర్దేశించిన స్థలం, ఎన్సీబీ కళ్యాణ మండప ప్రాంతం, ఆ పక్కనే ఉన్న ఖాళీ స్థలాన్ని కలెక్టర్ పరిశీలించి వాటికి సంబంధించిన మ్యాప్‌ను తయారుచేసి అందజేయవలసిందిగా ఆయన అధికారులకు సూచించారు. ఈ విషయమై తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన తెలిపారు. బాపట్ల నగరంలో ఖాళీగా ఉన్న ప్రభుత్వ స్థలాలు, భవనాల వివరాల నివేదికను తయారుచేసి అందజేయాలని ఆయన బాపట్ల తహసిల్దార్ ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో బాపట్ల తాహసిల్దార్ సలీమా, మున్సిపల్ కమిషనర్ రఘునాథ్ రెడ్డి, బాపట్ల నగర సర్వేయర్ మాధవి, తదితరులు పాల్గొన్నారు.



## 13వ తేదీలోగా జీతాలు చెల్లించకుంటే 14 నుంచి విధులు బహిష్కరిస్తాం




**(షణ్ముఖ వెలుగు, పొదిలి, జనవరి 9)**

ఈ నెల 13వ తేదీ లోగా పొదిలి నగర పంచాయితీలో కార్మికుల జీతాలు చెల్లించకపోతే 14వ తేదీ నుంచి పారిశుధ్య పనులు బహిష్కరిస్తామని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం రమేష్ తెలిపారు. శుక్రవారం స్థానిక పంచాయతీ కార్యాలయం వద్ద మున్సిపల్ కార్మికులతో మాట్లాడిన ఆయన జనవరి 16వ తేదీ నాటికి నగర పంచాయతీ పారిశుధ్య కార్మికులకు మూడు నెలలుగా వేతనాలు రాకపోవడంతో అర్ధాకలితో బ్రతుకుబండి లాగిస్తున్నారన్నారు. నగర పంచాయితీలో సాంకేతిక సమస్యలను సకలంలో పరిష్కరించి జీతాలు వచ్చేలా చూడటంలో అధికారుల నిర్లక్ష్యం కార్మికుల పాలిట శాపంగా మారిందన్నారు.కార్మికుల సమస్యలపై ప్రజప్రతినిధులు దృష్టి సారించలేదన్నారు. దళిత, గిరిజన, బలహీనవర్గాలకు చెందిన నిరుపేదలైన పారిశుధ్య కార్మికులకు సకాలంలో జీతాలు చెల్లించకుంటే ఎలా బ్రతకాలని ప్రశ్నించారు. తమ ఆరోగ్యాన్ని ఫణంగా పెట్టి పనిచేస్తున్న కార్మికులు క్రిస్మస్ పండుగ, నూతన సంవత్సరం మరియు సంక్రాంతి పండుగలు పస్తులతో గడపాల్సిన దుస్థితి దాపురించటం సిగ్గుచేటన్నారు.ఇప్పటికైనా అధికారులు జోక్యం చేసుకొని 13వ తేదీలోగా జీతాలు చెల్లించి పండుగపూట భార్యా, పిల్లలు పస్తులతో ఉండకుండా చూడాలన్నారు. లేకుంటే14వ తేదీ నుండి నిధులు బహిష్కరిస్తామన్నారు. ఫలితంగా నగర పంచాయితీ తలెత్తే పారిశుధ్య అసౌకర్యానికి అధికారులే భాధ్యత వహించాల్సి వస్తుందన్నారు.

## మార్కాపురం సబ్ జడ్జి కోర్ట్ ఏజిపిగా నాగేంద్ర రాజు నియామకం

**(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, మార్కాపురం, జనవరి 9)**



మార్కాపురం సీనియర్ సివిల్ జడ్జి కోర్ట్ అడిషనల్ గవర్నమెంట్ ప్లిడర్‌గా తర్లుపాడుకు చెందిన న్యాయవాది వనపర్తి నాగేంద్ర రాజు నియమితులయ్యారు. ఈ మేరకు శుక్రవారం ఉదయం ఆయన బాధ్యతలు చేపట్టారు. ప్రభుత్వానికి సంబంధించిన సివిల్ కేసులలో న్యాయ సలహాలు ఇవ్వడంతో పాటు, ప్రభుత్వం తరుపున కోర్టులో వాదనలు వినిపించనున్నారు. మూడేళ్ల పాటు ఈయన ఆ పదవిలో కొనసాగనున్నట్లు ఉత్తర్వులో పేర్కొన్నారు. ఈ సందర్భంగా నాగేంద్ర రాజు మాట్లాడుతూ తన పదవి రాకకు సహకరించిన మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి కి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. తనకు అప్పగించిన ఈ బాధ్యతను సమర్ధవంతంగా నిర్వర్తిస్తానని నాగేంద్ర రాజు అన్నారు. ఈ సందర్భంగా నూతన ఏజిపికి పలువురు సీనియర్, జూనియర్ న్యాయవాదులు కలిసి అభినందనలు తెలిపారు.

## మన డబ్బులు - మన లెక్కలు పై శిక్షణ కార్యక్రమం



**(షణ్ముఖ వెలుగు, ఇంకొల్లు, జనవరి 9)**

మన డబ్బులు మన లెక్కలు యాప్ ద్వారా డ్వాక్రా సంఘాల్లో చేరిన ప్రతి సభ్యురాలు తన యొక్క పొదుపు ,అప్పులు మరియు తన సంఘంలోని అందరి సభ్యుల వివరాలను కూడా తెలుసుకోవడానికి వీలు కలుగుతుందని ఎల్ సి శ్రీనివాసరావు అన్నారు. ఇంకొల్లు మండల వెలుగు కార్యాలయము నందు శుక్రవారం చిన్నగంజాం, మార్టూరు గ్రామ సంఘ సహాయకులకు "మన డబ్బులు మన లెక్కలు" కు సంబంధించి శిక్షణ కార్యక్రమము ఏర్పాటు చేయటం జరిగింది.ఇ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ మన డబ్బులు మన లెక్కలు యాప్ ద్వారా డ్వాక్రా సంఘాల్లో చేరిన ప్రతి సభ్యురాలు జీవనోపదులు ఏమైనా ఉత్పత్తులు ఉన్నట్లయితే వాటిని కూడా నమోదు చేసుకునే సౌలభ్యం కలుగుతుందని అదేవిధంగా ఏదైనా సమస్య ఉన్నా కూడా ఈ యాప్ ద్వారా ఫిర్యాదు చేసే సౌకర్యం ఉందన్నారు. గ్రామ సంఘం అసిస్టెంట్లు తప్పనిసరిగా తన పరిధిలో ఉన్నటువంటి అన్ని గ్రూపుల యొక్క ఆర్థిక లావాదేవీలను ప్రతినెల వారి యొక్క పుస్తకంలో నమోదు చేయుట, మొబైల్ బుక్ కీపింగ్ యాప్ నందు నిక్షిప్తం చేయవలసి వుందన్నారు. ఈ మన డబ్బులు మన లెక్కలు యాప్ ని గ్రామస్థాయిలో ఉన్నటువంటి ప్రతి సభ్యురాలికి చేరవేసే విధంగా ఈ నారీ వ్యవస్థను ఏర్పాటు చేయడం జరుగుచున్నది అని ఈనారీ లు ప్రతి సంఘంలోని సభ్యురాలు వద్దకు వెళ్లి వారికి ఈ యాప్ ని ఇన్స్టాల్ చేయడము మరియు ఉపయోగించడం పై అవగాహన కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మార్టూరు ఏపిఎం బి.సురేంద్ర,రెండు మండలాల సీసీలు వివోఏలు పాల్గొన్నారు.

## రైల్వే స్టేషన్‌లో ప్రత్యేక తనిఖీలు



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 9)**



స్థానిక రైల్వే స్టేషన్‌లో జిఆర్‌పి సిఐ ఎస్ కే మౌలా షరీఫ్, ఆర్‌పి ఎస్ఐ టి శ్రీరామ్ లు కలిసి ఫ్లాట్ ఫాం నెం1 లో ప్రయాణికులపై శుక్రవారం ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. తనిఖీల్లో కొందరు ప్రయాణికులు బీడీలు, సిగరెట్లు, అగ్గిపెట్టెలు తీసుకువెళ్తున్నట్లు గుర్తించారు. ఇవి అగ్ని ప్రమాదాలకు దారితీయవచ్చని భావించి పెట్టీ కేసులు నమోదు చేస, కఠినంగా హెచ్చరికలు జారీ చేశారు. అనంతరం ప్రయాణికులకు అగ్ని ప్రమాదాల నివారణ పై అవగాహన కార్యక్రమం నిర్వహించి, అగ్ని భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని వివరించారు. అలాగే ఈవ్ టీజింగ్, దొంగతనాలు లేదా ఇతర అక్రమ కార్యకలాపాలు జరిగితే వెంటనే రైల్వే హెల్ప్‌లైన్ టోల్ ఫ్రీ నంబర్ 139 కు సమాచారం ఇవ్వాలని సూచించారు. ఐఆర్‌పి ఒంగోలు సిబ్బందితో కలిసి కోరమాండల్ ఎక్స్‌ప్రెస్‌లో కూడా అగ్ని భద్రత, ప్రయాణికుల భద్రతపై తనిఖీలు, అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రయాణికుల భద్రత దృష్ట్యా ఇటువంటి తనిఖీలు, అవగాహన కార్యక్రమాలు నిరంతరం కొనసాగించబడతాయని తెలిపారు.